




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

గురువారం | 17 జులై 2025 | పేజీలు 8


# ప్రభుత్వమే పొగాకు కొనుగోలు ఇదే తొలిసారి

**పొగాకు, మామిడి, కోకో రైతుకు అండగా ప్రభుత్వం**

**పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రులు గొట్టిపాటి, అచ్చెన్నాయుడు**



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని దేశంలో ఎక్కడా లేని విధంగా పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేయడం రైతును ఆదుకోవడం సీఎం చంద్రబాబుతోనే సాధ్యమైందని రాష్ట్ర వ్యవసాయ గిడ్డంగుల శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి గొట్టిపాటితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నల్లబర్లీ పొగాకు రైతుల ఆవేదనను అర్థం చేసుకొని సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం

మిగతా 6లో



8 లో...

## అట్టహాసంగా సంతమాగులూరు ఏఎంసి ఛైర్మన్‌గా తేలప్రోలు రమేష్ ప్రమాణ స్వీకారం

## గ్రామలాభివృద్ధి నా బాధ్యత: ఎమ్మెల్యే దామచర్ల



8 లో...

## చీరాల మున్సిపల్ ఛైర్మన్‌గా ‘మించాల’



8 లో...




సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## మెరుగైన వైద్యసేవలు అందించాలి: జొన్నలగడ్డ

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన వేమూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఏర్పాటుచేసిన ఎక్స్రే ప్లాంటును బుధవారం వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని పరిసర గ్రామాల ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందించేందుకు అన్ని వనరులతో కూడిన వైద్యశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే అన్ని విభాగాలకు చెందిన వైద్యులను నియమించడం జరిగిందని మరికొన్ని సేవల కోసంగా శాసనసభ్యులు ఆనందబాబు ప్రత్యేక దృష్టితో కృషి చేయడం జరుగుతుందన్నారు. వైద్యులు,సిబ్బంది సేవా భావంతో రోగులకు సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జరీనా పర్వీన్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు గొట్టిపాటి నరహరి,వేల్పుల రవి ప్రసాద్, టిడిపి నాయకులు వీరాంజనేయ ప్రసాద్,గంటా శ్రీనివాస్ రావు,కోగంటి రాజేష్,సుధీర్ బాబు,వివిధ విభాగాలకు చెందిన వైద్యులు,సిబ్బంది ఉన్నారు.

## దుకాణాల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలో వివిధ ఎరువులు పురుగు మందుల దుకాణాల్లో బుధవారం తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ విజిలెన్స్ టీం నందు ఏడిఏ పి.శ్రీనివాసరావు మరియు ఏడీఏ రేపల్లె ఏ.లక్ష్మి మరియు విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో భాగంగా షాప్స్ లో ఎరువుల ఎరువులకు సంబంధించి ఫారం వో లేనటువంటి మరియు బయో ఉత్పత్తులకు(జీ2 మరియు జి 3) షాప్ నందు పొందుపరచని వాటికి సరుకు నిలుపుదల చేయడం జరిగింది.వీటి విలువ రూ 41010 లు విజిలెన్స్ సిబ్బంది వారు అందరూ కూడా విత్తనాలు సంబంధించి ఫారం సి మైంటైన్ చేయాలని,ఎరువులకు సంబంధించింది ఫారం వో పొందుపరచుకోవాలని, వయో ఉత్పత్తులకు జి 2,జి 3 మైంటైన్ చేయాలని సూచించారు.

## ప్రజలకు విస్తృత సేవలు అందించాలి: తహసీల్దార్



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: ప్రజలకు రెవెన్యూ సేవలు విస్తృతంగా చేసేందుకు కృషి చేయాలని వీఆర్వోలకు తహసిల్దార్ షేక్ సలీమా సూచించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం తహసిల్దార్ సలీమా అధ్యక్షతన రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో విఆర్వోలు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవిన్యూ సేవలను సకాలంలో అందిస్తూ రెవిన్యూ శాఖ కు మంచి పేరు తేవాలన్నారు. గ్రామాలలో ప్రజలకు ఏదైనా భూ సమస్యలు వస్తే వీలైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, రెవిన్యూ సేవల కోసం దరఖాస్తు చేసిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా తక్షణమే సమస్యలను పరిష్కరించాలని,ప్రజలకు విస్తృత సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేయాలని విఆర్వోలకు ఆదేశించారు.

## యాదవ మహాసభ కలశ యాత్ర జయప్రదం చేయాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో పవిత్ర యాదవ్ వీరుల జ్ఞాపకార్థం లక్షకి కిలోమీటర్లు రేజంగ్లా కలశ యాత్ర జయప్రదం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఓట్ల రామారావు యాదవ్, జిల్లా అధ్యక్షులు బొట్ల సుబ్బారావు బుధవారం ప్రకటనలో తెలిపారు. 17వ తేదీ గురువారం ఉదయం 8 గంటలకు పెళ్లూరు లోని గంగమ్మ గుడి నుండి ర్యాలీ బయలుదేరుతుంది అని తెలిపారు. యాదవ్ పెద్దలు, నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని చేయాలని బొట్ల రామారావు యాదవ్, సుబ్బారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# భూసమస్యలతో ప్రజలు ఇబ్బందిపడకూడదు: సీసీఎల్ఏ కమిషనర్




సూర్య ప్రతినిధి బాపట్ల: ఏ ఒక్క లబ్ధిదారుడు రెవెన్యూ సమస్యల వలన ఇబ్బంది పడకూడదని సీసీఎల్ఏ కమిషనర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రాజధాని అమరావతి నుండి బుధవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. రాష్ట్రంలో భూముల రీ సర్వే 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్టు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రీ సర్వే పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఆయన సూచించారు. ఈ సంవత్సరం నవంబర్ మాసం నాటికి ప్రభుత్వ భూములు అన్ని రీ సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రజలకు సానుకూలంగా స్పందించాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, రెవెన్యూ సమస్యల వలన ప్రజలు ఎవరు ఇబ్బంది పడకూడదని ఆయన అన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ ప్రభాకర్ రెడ్డి అధికారులకు తెలిపారు. సర్వే శాఖ, తహసీల్దారులు ఆధార్ వెరిఫికేషన్ చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 20వేల ఆధార వెరిఫికేషన్ పెండింగ్ ఉందని, మొత్తం మీద రాష్ట్రంలో 5 లక్షల 51 వేల ఆధార్ వెరిఫికేషన్ పెండింగ్ ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రతి మండల తహసీల్దారులు ఈ విషయమై తగు చర్యలు తీసుకొని ఈనెల 20వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, తహసిల్దారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామాల వారీగా ఆధార్ సీడింగ్ పై స్పెషల్ డ్రైవ్ పెట్టి ఆధార్ పెండింగ్ లను పరిష్కరించాలన్నారు. సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కనకరాజు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలకు అవార్డు అంకితం: కలెక్టర్



సూర్యా ప్రతినిధి బాపట్ల: ఒక జిల్లా ఒక ఉత్పత్తి పేరుతో కుప్పడం పట్టు చీరలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జాతీయ స్థాయి అవార్డును చీరల చేనేతలకు అంకితం చేస్తున్నానని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రకటించారు. కుప్పడం పట్టు చీరలకు కేంద్రం ఇచ్చిన జాతీయస్థాయి అవా ర్డును అందుకుని బాపట్లకు చేరిన జిల్లా కలెక్టర్ వెంకట మురళి వివిధ శాఖల జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి సన్మానించారు. శాలువలు కప్పి, పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు. శతాబ్దాలుగా చేనేతల కృషి ఫలితమే కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి గుర్తింపు లభించిందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వారు పడుతున్న కష్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయన్నారు. చీరాల కుప్పడం పట్టు చీరలు ఎప్పటినుంచో ప్రాచుర్యం పొందాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో వెలుగులోకి వచ్చిందన్నారు. చీరాల కుప్పడం పట్టు చీరలకు ఢిల్లీలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జాతీయ స్థాయి అవార్డు, గౌరవం చేనేతలకే చెందుతుందన్నారు. కుప్పడం పట్టు చీరలను ఆన్ లైన్ వ్యాపార వేదికకు అనుసంధానం చేయాలన్నారు. డి ఆర్ డి ఏ పీడీ శ్రీనివాసరావు, సిపిఓ షాలెంరాజు, డిపిఓ ప్రభాకర్ రావు, డ్వామా పిడి విజయలక్ష్మి, బాపట్ల, రేపల్లె ఆర్డీవోలు పి.గ్లోరియా, రామలక్ష్మి, డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాల ఆదర్శనీయమైన పాత్ర : జాగర్లమూడి





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఎనిమిది దశాబ్దాలుగా విద్యారంగంలోనూ, వ్యవసాయ రంగంలోనూ విశేష సేవలు అందిస్తున్న బాపట్ల వ్యవసాయ కళాశాల ఆదర్శనీయమైన పాత్రను నిర్వహిస్తుందని నకాసా క్రాప్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జాగర్లమూడి చంద్రశేఖర్ అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాల 80వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా అగ్రి దీక్ష హాలులో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బాపట్ల వ్యవసాయ కళాశాల ఉభయ రాష్ట్రాలలో అనేక ఇతర వ్యవసాయ కళాశాలల ఆవిర్భావానికి స్ఫూర్తి దాయకమైందని అన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి మాట్లాడుతూ ప్రపంచ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు ఈ కళాశాల లోనే బీజం పడిందని, దేశ దేశాలలో తమ వ్యవ సా య సాంకేతిక ప్రతిభను చాటి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రజ్ఞులుగా ఇక్కడి విద్యార్థులు నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెనెటిక్స్, ప్లాం ట్ బ్రీడింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.తుషారకు ఉత్తమ పరి శోధన పత్రాన్ని సమర్పించినందుకు బంగారు పతకాన్ని బహూకరించారు. డాక్టర్ బాలినేని వెంకటేశ్వర్లు, బాలినేని స్వరూప రాణి వెండి పతకాన్ని డి. మంజుషకు బహుకరించారు. విశ్వవిద్యాలయ అధికారులు, పూర్వ విద్యార్థులు, పీ.హెచ్.డి, పీజీ విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మధ్యవర్తిత్వం నినాదంతో వన్ కె రన్

రేపల్లె, మేజర్‌న్యూస్: మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకొని సత్వర న్యాయం పొందవచ్చు అని రేపల్లె మండల న్యాయ సేవాధికారి సంస్థ అధ్యక్షురాలు సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్. పి.డి. వెన్నెల సూచించారు. బుధవారం రాష్ట్ర జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు మధ్యవర్తిత్వం ద్వారా కేసులు వివాదాలను పరిష్కరించుకునే మార్గాలను వివరిస్తూ రేపల్లె నగరంలో ప్రధాన రహదారుల వెంట మధ్యవర్తిత్వం దేశం కోసం అనే నినాదంతో 1కె నడక నిర్వహించినారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వెన్నెల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తెలిసో తెలియక చిన్న చిన్న పొరపాట్లు చేయడం వల్ల న్యాయస్థానాలను ఆశ్రయిస్తారని తద్వారా కొంత సమయం కేసులు పరిష్కారానికి పడుతుందని కేసులు సత్వర పరిష్కారం కోరుకునేవారు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి వి. దేవి సాయి శ్రీవాణి, అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి వి. గీతా భార్గవి, రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి గరికిపాటి వెంకట గిరిధర్, యూ. శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాది కేసన రామస్వామి , రేపల్లె రూరల్ పట్టణ సర్కిల్ ఇనస్పెక్టర్ లు శ్రీ మల్లిఖార్జునరావు, సురేష్ బాబు, న్యాయవాదులు కోర్టు పోలీస్ కానిస్టేబుల్స్, పారా లీగల్ వాలంటీర్స్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంపై సమీక్ష

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయిలో ఉపాధి హామీ పథకం సిబ్బందితో ఎంపీడీవో డి.సురేష్ బాబు ఉపాధి పనులు అభ్యున్నతపై సమీక్షించారు. టార్గెట్ ప్రకారం పనులు జరగాలని, కూలీలందరూ పనులకు వచ్చేలా చర్యలు గైకొనాలని, ఫారం పాండ్స్ పనులు ప్రారంభించాలని, మంజూరైన కంపోస్ట్ ఫిట్స్ వర్మలను వెంటనే ప్రారంభించాలని, మండలంలో అన్ని గ్రామాలలో ఉపాధి కూలీలకు ఉపాధి పనులపై అవగాహన కల్పించాలని, ఫీల్డ్‌లో కొలతలు ప్రకారం కచ్చితంగా పనులు చేపట్టాలని ఎంపీడీవో సురేష్ బాబు ఈ సందర్భంగా మండల స్థాయిలో ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు.

## వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ మోసెస్‌కుమార్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్ :వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ ఎన్ మోసేష్ కుమార్. మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ ఎన్ మోసెస్ కుమార్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి సేవలు నిర్వహణపై క్షుణ్ణంగా సమీక్ష జరిపి పలు లోపాలు గుర్తించారు. కొంతమంది సిబ్బంది సమయపాలన పాటించడం లేదని సమయానికి హాజరు ప్రమోదులో కఠినంగా వ్యవహరించాలని ఆసుపత్రి పర్యవేక్షణ అధికారికి ఆదేశించారు. ఓపి సంఖ్య తక్కువగా నమోదు అవ్వడంతో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఓపి ఏర్పాటు చేయాలని వసతులను పెంచాలని రోగుల సంఖ్యను పెంచే ప్రయత్నం చేయాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రబలే వ్యాధుల నుండి ప్రజలను రక్షించేందుకు ముందు జాగ్రత్తగా రక్త నమూనాలను సేకరించాలని, ఆర్డిటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలన్నారు. మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ లాంటి వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్‌వో విజయమ్మ



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అన్ని రకాల వైద్య సేవలతో పాటు గర్భిణీ స్త్రీలకు డెలివరీ కేసులు చూడాలని జిల్లా ఆరోగ్య అధికారి ఎస్.విజయమ్మ హస్పిటల్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండలంలోని చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి ఎస్.విజయమ్మ, 104 నోడల్ ఆఫీసర్ బీవి బ్రహ్మం సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యకర్తలు, సిహెచ్‌ఓలు, ఆశాలు, ఇతర వైద్య సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలో పోస్ట్ నేటల్, 0–5 సంవత్సరాల పిల్లల నమోదు చేసి వారికి తగిన ఆరోగ్య జాగ్రత్తలు వెంటనే తీసుకోవాలని ఆదేశించారు. ఐడీలను వెంటనే పూర్తి చేయాలన్నారు. లెప్రసీ, టీబీ కేసులకు చికిత్స ఇవ్వాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా కేసులు రాకుండా ఫ్రైడే డ్రై డే చేయాలని, ప్రతి సచివాలయం నందు వాటర్ శాంపులు టెస్టు చేయాలని కోరారు. 104 సర్వీస్ నందు ఎక్కువ మందికి సర్వీసులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సిహెచ్ సిరివెన్నెల, సాయి శ్రీ చరణ్, చిరంజీవి, మురళి, పోదిలి రాఘవ, ఏఎన్ఎంలు, సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు గ్రామంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వినుకొండ చిన్న నూతన గృహప్రవేశ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి కుమారుని పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడియం శేషగిరి, జడ్పీటీసీ సభ్యులు బుడత మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, ఏఎంసి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పారదర్శకంగా నిర్వహించాలి



దర్శి, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితా పారదర్శకంగా నిర్వహించాలని దర్శి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి యస్ జాన్సన్ పేర్కొన్నారు. దర్శి మండలం కేంద్రంలోని సబ్ ట్రెజరీ కార్యాలయమ నందు బుధవారం పోలింగ్ బూత్ అధికారులకు ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా వారు ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. బూత్ లెవల్ అధికారులు ఓటర్ లిస్ట్ స్వచ్చీకరణ విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని, అర్హులకు నూతన ఓటు కల్పించాలని, చనిపోయిన ఓటర్ మరణ ధ్రువీకరణ పత్రం తీసుకొని వెంటనే వారి ఓటు తొలగించాలని దర్శి ఎలక్ట్రోరల్ రిస్ట్రేషన్ అధికారి తెలిపియున్నారు, దర్శి తహసీల్దార్ యమ్.శ్రావణ్ కుమార్ పాల్గొని బూత్ లెవల్ అధికారులకు సర్టిఫికెట్లు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ టి.దేవప్రసాద్, మాస్టర్ ట్రైని రవిచంద్ర మండలంలోని పోలింగ్ బూత్ ఆఫీసర్లు కంప్యూటర్ ఆపరేటర్ ఆఫ్రోజ్ పాల్గొన్నారు.

## మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని మాచవరం గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు, ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 క్రింద ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసే పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో ఇంచార్జి ఏడీఏ జైనులాబ్దిన్ వ్యవసాయ శాఖ నందు అమలులో ఉన్న పథకాలు, విత్తన సరఫరా మొదలైన అంశాల గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం డిడిఏ యం.రజనీ కుమారి భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి, కంది, మిరప పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కొత్త వరకు చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఏ.ఇ.ఓలు తిరుపతి రెడ్డి, మాల్యాద్రి, రైతులు పాల్గొన్నారు.


## మాజీ ఎమ్మెల్యే అన్నాను మర్యాదపూర్వకంగా కలసిన వైసిపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: పోతవరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బోనం బ్రహ్మారెడ్డి షాపు వద్ద నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గిద్దలూరు మాజీఎమ్మెల్యే, మార్కాపురం వైకాపా ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబును నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షుడు పులిగొర్ల శ్రీనివాస్‌యాదవ్, మాదాల వారిపాలెం సచివాలయ మాజీ కన్వీనర్ గుంటూరి నాగిరెడ్డి, గుంటూరి శ్రీనివాసరెడ్డి, పోతవరం వైసిపి నాయకులు బోనం వెంకటేశ్వరరెడ్డి, పులిగొర్ల వెంకట్రావు, దేరంగుల తిరుపతిస్వామి, మహిళా రామకోటయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.

## మాజీ సీఎం జగన్‌ను కలసిన వెంకటేశ్వరరెడ్డి

పొదిలి, మేజర్‌న్యూస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లిలో ఆముదాల పల్లి పంచాయతీ రాము లవీడు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఇనగనూరి వెంకటేశ్వర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అధికారంలో లేదని ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని, భవిష్యత్తు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేనిని, అందరూ పార్టీ బలోపేతానికి గట్టి కృషి చేయాలని వెంకటేశ్వరరెడ్డిని మాజీ సీఎం జగన్ సూచించారు.



# ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాలు అరికట్టాలి

**అప్పుల పాలైన పేదలను ప్రభుత్వం ఆదుకోవాలి**

**తహసీల్దార్ సింగారావుకు వినతిపత్రం అందజేసిన బైట మంజులూరు పేదలు**



పంగులూరు,మేజర్‌న్యూస్: నష్టాలు పాల య్యాం. ఇప్పుడు ఫైనాన్స్ సంస్థలు తమకు చెల్లిం చాల్సిన డబ్బులు వెంటనే చెల్లించాలని ఇబ్బంది పెడుతున్నాయి. ఇంట్లో మనిషి చని పోయిన మా డబ్బులు మాకు చెల్లించాల్సిందేనని నానా యాగి చేస్తున్నారు. ఇద్దరు యువకులు ఆత్మహత్యాయత్నం కూడా చేశారు. అయినా ఫైనాన్స్ సంస్థలు ఆగటం లేదు. మా యందు దయ ఉంచి ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల బాకీల చెల్లింపుకు కొంత వెసులుబాటు కల్పించండి"అంటూ మండలంలోని బైట మంజు లూరు పేదలు బుధవారం సాయంత్రం తాసిల్దార్ సింగారావు కు వినతి పత్రం అందజేశారు. మైక్రో ఫైనాన్స్‌కు చెందిన ఐఐ ఎఫ్ఎల్, బజాజ్ ఫైనాన్స్, ఫైవ్ స్టార్, వెరిటాస్, మొదలైన సంస్థలు పేదలకు అప్పులు ఇచ్చాయని తెలిపారు. అప్పులు తీసుకున్న వారిలో పాలపర్తి వెంకటేశ్వర్లు, తాతపూడి పెద్దన్న మరణించారని అయినా తమ కిస్తీలు చెల్లించాల్సిందేనని ఫైనాన్స్ సంస్థలు ఒత్తిడి తెస్తున్నాయని తెలిపారు. తమకు తెలియకుండానే ఏడు రూపాయలు వడ్డీ వేసు కుంటూ, భారీగా డబ్బులు గుంజుతున్నారని తెలి పారు. ఇదేమని అడిగితే మాకు తెలియదు పై వాళ్ళని అడగమని చెబుతున్నారని, అధికారులు తగిన చర్యలు తీసుకొని వడ్డీలు తగ్గించి కొంత వెసులుబాటు కల్పించాలని పేదలు కోరారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ, వ్యవసాయంలో వచ్చిన నష్టాలు వల్లే బాకీలు తీర్చలేకపోయారని, పైగా అధిక వడ్డీలు వేసి ప్రవేట్ ఫైనాన్సో వసూలు చేస్తు న్నారని, ఇది పేదలకు పెనుభారంగా మారిందని అన్నారు. వడ్డీలు తగ్గించి, పేదలకు కొంత సమయం ఇచ్చి వసూలు చేసుకోవాలని ఆయన అన్నారు. తాసిల్దార్ సింగారావు మాట్లాడుతూ ప్రైవేటు ఫైనాన్స్ ఆగడాల గురించి విచారణ జరిపించి ఉన్నతాధికా రులకు నివేదిస్తామని, పేదలకు న్యాయం చేస్తా మని అన్నారు తాసిల్దార్ వినతి పత్రం అందించిన వారిలో తాతపూడి గోవర్ధన, పాలపర్తి యెహో షువ, చింతల నాగార్జున, పాలపర్తి వెంకటేశ్వర్లు, పాలపర్తి నవీన్, మన్నం జయరావు, ఆలూరి ఇమ్మానియేలు, తాతపూడి చిన్నమ్మాయి, సందిపోగు నిర్మల, పాలపర్తి సీతమ్మ, తాళ్లూరి నాగేశ్వరరావు, కళ్యాణ ఇశ్రాయేలు తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు కిట్లు పంపిణీ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం స్వీపర్లకు డ్రస్, హెల్మెట్స్, బూట్లు, గ్లౌజులు వారి భద్రత నిమిత్తం పంపిణీ చేసి వీటిని వినియో గించుకొని చక్కగా పందిళ్ళపల్లి గ్రామ పారిశుధ్యంకు సహకరించవలసిందిగా విచ్చేసినటువంటి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మాల్యాద్రి రావు, స్థానిక నాయకులు పల్లపోలు శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షులు పర్వత రెడ్డి నాగు, గ్రామ పార్టీ అధ్యక్షులు పేరిశెట్ల బాలచంద్ర తెలుగుదేశం నాయకులు, పోలకం చంద్రశేఖర్, గుత్తి లింగమూర్తి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వి.బైలు విఆర్ఏ పఠాన్ పీరుసాహెబ్ అకస్మిక మృతి


సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు పఠాన్ మహబూబ్ తండ్రి, వి.బైలు గ్రామ రెవెన్యూ సహాయకుడు పఠాన్ పీరు సాహెబ్ బుధవారం అకాలమరణం చెం దారు. సుమారు 85 సంవత్సరాల వయ స్సుగల పీరుసాహెబ్ ఇటీవల అనారో గ్యంతో ఉండి అకాలమరణం చెందారు. పీరుసాహెబ్‌కు భార్య, ముగ్గురు కుమా రులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పీరుసాహెబ్ కుమారుడు పఠాన్ మహ బూబ్ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యు డుగా ఉన్నారు. విషయం తెలిసిన మం డల తహశీల్దార్ షేక్‌మహమ్మద్ హుస్సేన్, రెవెన్యూ అధికారులు వి.బైలు గ్రామానికివెళ్లి విఆర్ఏ పీరుసాహెబ్ భౌతికకాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్, సిబ్బంది మృతుని కుటుంబ సభ్యులను పరామ ర్శించి ప్రభుత్వం తరపున మట్టి ఖర్చులకు రూ.25,000 ఆర్థిక సహా యాన్ని విఆర్ఏ పీరుసాహెబ్ భార్యభాషీంబీకు అంద జేశారు. ఈ సందర్భంగా విఆర్ఏ భౌతికాయాన్ని పలువురు నాయకులు, పరిసర గ్రామాల ప్రజలు, అభిమానులు సందర్శించి నివాళులర్పించారు.




సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# చంద్రబాబు పాలన రాష్ట్ర ప్రజలకు దీవెన: దామచర్ల సత్య

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన రాష్ట్ర ప్రజలకు దీవెన అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పేర్కొన్నారు. మండలంలోని వల్లూరు గ్రామంలో బుధవారం జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. టిడిపి ఎన్నికలలో ఇచ్చిన హామీలను 90 శాతం అమలు జరుగుతుండగా గ్రామస్తులందరూ పథకాలను సద్వినియోగం చేసుకుంటున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్, పింఛన్లు, గృహాల మంజూరు, రేషన్ కార్డులతోపాటు ఇచ్చిన సంక్షేమ పథకాలన్నీ అమలు చేసి తీరుతామని గ్రామస్తులు తెలిపారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీలు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తాం తెలిపారు. అనంతరం దామచర్ల సత్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన చేసి





రాష్ట్రాన్ని అధోగతి పట్టించారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ ఇచ్చిన హామీలన్నిటిని ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేసి రాష్ట్ర ప్రజల మన్నలను పొందుకున్నారని తెలిపారు. చంద్రబాబు అంటే అభివృద్ధికి మారుపేరు అని తెలిపారు. రాష్ట్రంలో ఆగిపోయిన అమరావతి నిర్మాణం, పోలవరం నిర్మాణం లాంటి పనులు చేసి రాష్ట్రాన్ని అన్ని రకాలుగా తీర్చిదిద్దామని తెలిపారు. వల్లూరు గ్రామంలో మొదటినుండి టిడిపి పార్టీకి అండగా ఉంటుందని తెలిపారు. పార్టీ విజయం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను పార్టీ ఎప్పటికీ మర్చి పోదని తెలిపారు. గ్రామంలో ఉన్న అంతర్గత రోడ్లు, సైడ్ కాలువలు పూడిక పనులను చేపట్టి గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా వల్లూరు గ్రామాన్ని తీర్చిదిద్దామని దామచర్ల సత్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి4 సర్వే 21 నుంచి నిర్వహించాలి : కలెక్టర్

సూర్యా ప్రతినిధి బాపట్ల: బంగారు కుటుంబాల నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే కార్యక్రమం ఈనెల 21 నుంచి జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి4 కార్యక్రమం అమలు తీరుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు. పి4 విధానంలో నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే నిర్వహించే ఉద్యోగులకు ఈనెల 14 నుంచి నేటి వరకు శిక్షణలు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. శిక్షణలు ముగియగానే సర్వే ప్రారంభించాలన్నారు. ఆగస్టు 7 నుంచి 10 వరకు బంగారు కుటుంబాల అదనపు చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావాలన్నారు. బంగారు కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి



మార్గదర్శీలు బాటలు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగమేళాలు, కెరియర్ గైడెన్స్ ఇచ్చేలా మార్గ నిర్దేశం చేయాలన్నారు. బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించడం, వనరులను సమకూర్చే ప్రక్రియ వేగంగా చేయాలని పి4 విధానం రాష్ట్ర కమిటీ సభ్యులు సంతోష్ చెప్పారు.

## సోలార్‌తోనే విద్యుత్తు సమస్యకు పరిష్కారం

దర్శి, మేజర్‌న్యూస్: విద్యుత్ సమస్యకు శాశ్వతమైన పరిష్కారం సోలార్ విద్యుత్ అని, గుర్తించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంలో భాగంగా ప్రతి ఇంటికి సౌర విద్యుత్తు ఏర్పాటు చేసుకోవాలని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కోరారు. బుధవారం దర్శిలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన సోలార్ సౌరశక్తి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంట్లో విద్యుత్తు ఖర్చును తగ్గించుకోవచ్చని ఆయన తెలిపారు. విద్యుత్ సౌరశక్తి పలకల ఏర్పాటుకు ప్రభుత్వం 25శాతం సబ్సిడీస్తుందని మిగిలిన మొత్తం రుణం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. మీ ఇంటి అవసరాలకు వాడుకొని మిగిలిన విద్యుత్తును అమ్ముకొని కూడా లాభం పొందవచ్చు అన్నాను. 25 ఏళ్ల పాటు విద్యుత్తును



వాడుకునే అవకాశం ఉందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లలిత్‌తో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, సోలార్ ప్లాంట్ ఏళ్లవిన్ ఎనర్జీ కంపెనీ యండి విజయ భాస్కర్, విద్యుత్ శాఖ డిఈ శ్రీనివాస్ దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేయాలి: ఎమ్మెల్సీ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీ పరిధిలోని భూసేకరణకు వ్యతిరేక పోరాటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలియజేస్తుందని వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ మధుసూదన్ యాదవ్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి బుధవారం తెలిపారు. కరేడు బస్టాండ్ సెంటర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వద్ద నుంచి అవసరాలకు మించి అధికంగా భూములు సేకరిస్తున్నారని వారి భూదోపిడికి రియల్ ఎస్టేట్ దాహానికి నిదర్శమన్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో ఇప్పటికే సేకరించిన భూముల్లో నిర్మాణాలు చేయకుండా రైతులను ఇబ్బందులు పాలు చేసి అదనంగా కొన్ని వేల ఎకరాలను సేకరించడానికి ప్రయత్నించటం తెలుగుదేశం పార్టీ నాయకుల దోపిడికి నిదర్శనమని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. ఇండోసోల్ ప్రాజెక్టుకు చేవూరు ప్రాంతంలో



భూములు కేటాయిస్తే కరేడు ప్రజల మధ్య కల్లోలం లేపాలనే ఉద్దేశంతో రెండు పంటలు పండే సారవం తమైన భూములను రియల్ ఎస్టేట్ దాహానికి బలిచేస్తు న్నారని, భూములను పరిశ్రమలకు ఇవ్వకుండా చేస్తా మని హామీ ఇచ్చారు. మధుసూదన్ యాదవ్ మాట్లాడు తూ ఇప్పటికే ఇండోసోల్ చేవూరు ప్రాంతంలో రైతులకు డబ్బులు చెల్లించి భూములను సేకరించితే అక్కడనుండి ఇండోసోల్‌ను కరేడు ప్రాంతంలోకి తరలించటానికి ఎం త ముడుపులు ముట్టాయో రైతులకు చెప్పాలని డిమాండ్ చేశారు.



## ఏడాది పాలనలో ప్రజల నమ్మకాన్ని గెలిచాం: మంత్రి కొలుసు పార్థసారథి

చీరాల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో రాష్ట్ర ప్రజలు నమ్మకాన్ని గెలిచామని జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చీరాల కిరణా మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో కూటమి నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి గతంలో కంటే రెట్టింపు విధానంలో అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని గుర్తు చేశారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని విజనరీ లీడర్ సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్టాన్ని భుజానికి ఎత్తుకోవడంతో నేడు ఏపీ అభివృద్ధిలో దూసుకుపోతుందని చెప్పారు. కార్యకర్తల, నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజా ప్రభుత్వంపై అభిప్రాయాలను సేకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, ఏఎంసీ చైర్మన్ జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## చైర్మన్ హరిబాబుకు సన్మానం

**- గద్దె ఏడుకొండలు నుంచి శాలువా సత్కారం**



పామూరు, మేజర్‌న్యూస్: సింగిల్ విండో చైర్మన్‌గా ఎన్నికైన టిడిపి నాయకుడు ఉప్పలపాటి హరిబాబుకు బుధవారం ఘనసన్మానం జరిగింది. జిల్లా ఆయూష్ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ గద్దె ఏడుకొండలు హరిబాబును స్వయంగా కలిసి శాలువాతో సత్కరించారు. విజయాన్ని సాధించిన హరిబాబు నాయకత్వంలో పామూరు వ్యవసాయ రంగం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాయినేని మాల్యాద్రి, గద్దె శేషగిరి, వాయినేని మాధవరావు, కటికం శివ, గద్దె ప్రసాద్, ఉప్పలపాటి రాంబాబు, సింగరాజు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కుట్టుశిక్షణ ద్వారా ఆర్థికాభివృద్ధి

**- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర**

కనిగిరి, మేజర్‌న్యూస్: కుట్టు శిక్షణ ద్వారా మహిళలు తమ స్వశక్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరిలో నిర్వహించబడుతున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి,బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వర రావు బుధవారం పరిశీలించారు. కేంద్రంలోని శిక్షణా కార్యక్రమం పురోగతిని అడిగి తెలుసుకుని, శిక్షణ తీసుకుంటున్న మహిళలతో వారు మాట్లాడారు. శిక్షణ కేంద్రంలో కుట్ట శిక్షణ విధానాన్ని, వారు కుట్టిన దుస్తులను కూడా పరిశీలించారు. శిక్షణ తీసుకుంటున్న వారందరూ సక్రమంగా కేంద్రానికి హాజరయ్యేలా చూడాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సూచించారు. హాజరు అత్యంత ముఖ్యమని, శిక్షణకు హాజరయ్యే ప్రతీ ఒక్కరి భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని కార్యక్రమాన్ని నిబద్ధతతో కొనసాగించాలని అన్నారు. కుట్టు శిక్షణ కేంద్రాల ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబులు కావచ్చునని తెలియజేశారు. శిక్షణ పూర్తయిన తర్వాత, వారు స్వంతంగా కుట్టు కేంద్రాలు స్థాపించుకొని జీవనం సాగించేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు .అవసరమైతే వారికి ఉపాధి అందించేందుకు తోడ్పాటు అందిస్తామన్నారు.




## నాయుడుపాలెం 'సుపరిపాలన తొలి అడుగు'లో ఎమ్మెల్యే బిఎన్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని పి.నాయుడుపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ పాల్గొనానరు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందిస్తూ వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ మన్నం ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, మండల సెక్రటరీ ఇస్తార్ల ఏడుకొండలు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కూనంనేని లోకేష్, మాజీ సర్పంచ్ కూరాకుల కరుణాకర్ రెడ్డి, కాట్రగడ్డ రమణయ్య, కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి, గొర్రెముచ్చు తిరుపతిస్వామి, అలుగుండ్ల శ్రీనివాసరెడ్డి, తోరటి రోశయ్య, క్లస్టర్ ఇంచార్జి మన్నం శేషయ్య, ములే బ్రహ్మారెడ్డి, దర్శాసి చందు, సుబ్బారెడ్డి, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.







# అన్ని వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**"సుపరిపాలనలో తొలిఅడుగు"లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

**రాచర్ల మండలంలోని జేపీ చెరువు, అనంపల్లె, గౌతవరం గ్రామాల్లో విశేష స్పందన**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని అన్నీ వర్గాల సంక్షేమమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రోజు రాచర్ల మండలంలోని జేపీ చెరువు, అనుమలపల్లె, గౌతవరం గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరించి కరపత్రాలను పంపిణి చేశారు. ఇచ్చిన హామీలను అన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తూన్నామని, కూటమి పాలనలో ప్రతీ ఇంటా సంతోషంగా ఉన్నారన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతీ విద్యార్థికి నగదును వారి తల్లుల ఖాతా ల్లో జమ చేయటం జరిగిందన్నారు. గ్రామాల్లోని మహిళలు, అవ్వ, తాతలతో మాట్లాడి ప్రభుత్వ పని తీరుపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకు న్నారు. గ్రామాల్లోని సమస్యలన్నింటిని పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, రాచర్ల సొసైటీ బ్యాంకు చైర్మన్ గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, పార్ల మెంట్ బీసీ నాయకులు నల్లబోతుల శ్రీనివాసులు, స్థానిక నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 'తల్లికి వందనం' విద్యార్థులకు వరం

**ఎమ్మెల్యే కందుల సతీమణి వసంతలక్ష్మి**





పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన తల్లికి వందనం కార్యక్రమం ఎంతోమంది విద్యార్థులకు వరమైందని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక దర్శి రోడ్ లోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మరియు 14వ వార్డ్ మాదాలవారిపాలెం మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులతో జరిగిన తల్లికి వందనం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది చదువుకునే వారు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ. 15వేల రూపాయలు తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఈపథకాన్ని విద్యార్థులు సద్వి నియోగం చేసుకొని చదువులో రాణించి తల్లిదండ్రులకు ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటా నికి ఆమె పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. తొలుత తల్లికి వందనం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే సతీమణి కందుల వసంతలక్ష్మికి స్కూల్ కరస్పాండెంట్ యు.శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్,ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమామ్ సాహెబ్,మాజీ ఎంపిటిసి గునుపూడి మాధవి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ రసూల్, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, టిడిపి కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మండల యువ నాయకులు దోర్నానాల అంజిరెడ్డి,మద్దిరాల నర్సారెడ్డి, మహిళా నాయకులు సోమిశెట్టి శ్రీదేవి, షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నిసాబేగం, కిరణ్ మై, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'సుపరిపాలనలో తొలిఅడుగు' ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు క్లస్టర్ 8 పరిధిలోని కటకానిపల్లె గ్రామం 222 బూత్‌లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర. మల్లయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమం సాధించి ప్రగతిని వివరించారు. చంద్రబాబు నాయుడు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను భాగంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు ఓటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సుమారు 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారని రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కలనే లక్ష్యంగా అనేక పరిశ్రమలు కంపెనీలను రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావెళ్ల సత్యనారాయణ, రావెళ్ల వేగినారాయణ, దూదేకుల నాసర్ వలి, వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, కాశీం వలి, చిన్న కాశయ్య, మౌలాలి, కాసిం పీరా, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**పెద్ద దోర్నాలలో....**

యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్. గూడూరి. ఎరిక్షన్ బాబు . ఆదేశాల మేరకు క్లస్టర్ 8 పరిదిలోని కటకానిపల్లె గ్రామం 222 బూతులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేయటం జరిగింది.ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ టి .ఎన్ టి. యు. సి. ప్రధాన కార్యదర్శి ఈదర. మల్లయ్య మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమం. సాధించి ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావెళ్ల సత్యనారాయణ .రావెళ్ల వేగినారయణ .దూదేకుల. నాసర్ వలి .వెంకటేశ్వర్లు ఏడుకొండలు .కాశీంవలి చిన్న కాశయ్య. మౌలాలి. కాసిం పీరా.మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావు సేవలు మరువలేనివి



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు విరాయపాలెం పాఠశాల నందు గణిత ఉపాధ్యాయునిగా పనిచేసిన శ్రీనివాసరావు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పారని ఆయన సేవలు మరువలేనివని వక్తలు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూర్పు వీరాయపాలెం నందు గణిత ఉపాధ్యాయునిగా పనిచేసి ఇటీవల జరిగిన బదిలీలలో ముండ్లమూరు మండలం సుంకరివారి పాలెంకు వెళ్లిన బొనిగల శ్రీనివాసరావు గణిత ఉపాధ్యాయుడుని సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీనివాసరావుని పూల మాల, శాలువాతో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు.



## చంద్రబాబు పాలనలో సంక్షేమం, అభివృద్ధి : టిడిపి నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమం అభివృద్ధితో సుపరిపాలన అందిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయ కులు అన్నారు. బుధవారం మండలంలోని అరివేముల పంచాయతీ, జంగంవారిపల్లె, చింతలపాలెం గ్రామాల్లో టిడిపి అధిష్ఠానం పిలుపుమేరకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రాభివృద్ధి ఎన్నికల హామీలు అమలును తెలుపుతూ కరపత్రాలు ప్రజలకు అందించి వివరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రంలో అవినీతి రహిత పారదర్శక పాలన అందిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతో సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్), సయ్యద్ రహిమాన్, చావా శేఖర్, కె.వెంకటకొండయ్య, జి.సుబ్బారెడ్డి, కలిశెట్టి సత్యం, కె.సూర్యప్రకాష్, కె.తిరప తయ్య, ఆయా గ్రామాల నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## నేడు ముండ్లమూరులో గొట్టిపాటి లక్ష్మీ పర్యటన



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గురువారం పర్యటించను న్నారని మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను తెలిపారు. 10 గంటలకు ముండ్లమూరు తహసీల్దార్ కార్యా లయం వద్ద జరిగే ప్రజా ధర్బార్ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి పాల్గొంటారు. మండలంలోని వేముల గ్రామంలో 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మండలంలోని మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి సీనిర్ నాయకులు, మహిళలు, కూటమి శ్రేణులు పాల్గొనాలని ఆయన కోరారు.

## ప్రశాంతంగా ఏపిపిఎస్సీ పరీక్షలు

**– పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన డిఆర్వో ఓబులేసు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వివిధ లెక్చరర్ పోస్టులను భర్తీ చేసేందుకు ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలో పటిష్ట భద్రత మధ్య పరీక్షలు జరుగుతున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు తెలిపారు. ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకూ ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా జిల్లావ్యాప్తంగా ఆరు సెంటర్లలో ఆన్లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా రెండో రోజైన బుధవారం రెండు సెంటర్లలో పరీక్షలు జరిగాయి. ఒంగోలు నగరం మామిడిపాలెంలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా కాలేజీలో ఉదయం పరీక్షకు 170కు గాను 68 మంది, మధ్యాహ్నం పరీక్షకు 135 కి గాను 62 మంది హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాన్ని డీఆర్వో సందర్శించారు. అదేవిధంగా ఒంగోలు నగరంలోని బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటరులో కూడా ఉదయం పూట పరీక్షలు జరిగాయి. ఇక్కడ 97కు గాను 41 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ఆయుర్వేద వైద్యులు సత్యనారాయణచార్యులు సేవలు చిరస్మరణీయం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆయుర్వేద వైద్యరంగానికి డా. సత్యనారాయణ చార్యులు అందించిన సేవలు మరువలేనివి అని పలువురు వైద్యులు, నాయకులు, కొనియాడారు. డాక్టర్ గారు గోషాహాస్పిటల్‌కి చేసిన సేవలను గుర్తుకు తెచ్చుకుని వారిని స్మతించుకున్నారు. దీర్ఘకాలిక వ్యాధులను నిర్మూలించడంలో వారికి వారే సాటి, ఇంతటి వైద్యులను కోల్పోయి ఈ రోజుతో మూడు సంవత్సరాలు నిండినవి అని, అప్పట్లో హాస్పిటల్‌కి 200 వోపి ఉండేవి. అందరినీ చిరునవ్వుతో పలకరించగా ఆ రోగం మటుమాయం అయ్యేదని, మంచి హస్తవాసి వైద్యునిగా, ఆయుర్వేదం వైద్యానికే వన్నె తెచ్చారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు వేణు మాధవ్, డా. సుదర్శన చక్రవర్తి, నందకుమార్, తెలుగుదేశం నగర మహిళా అధ్యక్షు రాలు పెద్దిశెట్టి వరలక్ష్మి, కన్స్యూమర్ ఫోరమ్ స్టేట్ అధ్యక్షుడు ఏనుగుల సురేష్ బాబు, సహోదరులు రామకృష్ణ, కస్తూరి, బావమరిది నారాయణం రామకృష్ణ, చెల్లెలు సరోజినీదేవి, పలువురు కుటుంబసభ్యుల పాల్గొన్నారు.

## క్విస్ కళాశాలలో ఐఈఈఈ సినర్జి 2025




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐఈఈఈ సినర్జి 2025 నిర్వహించారు. రామానుజన్ సెమినార్ హాల్‌లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి హనుమంతరావు, ఐఈఈఈ కౌన్సిలర్ డాక్టర్ సి.హెచ్ హిమబిందు పాల్గొన్నారు. ఐఈఈఈ సొసైటీలో విద్యార్థులు భాగస్వాములై ఉంటారు. కార్యక్రమం లో భాగంగా ఇప్పటి వరకు ఛైర్మన్‌గా వ్యవహరించిన విద్యార్థి చదువు పూర్తి చేసుకుని వెళ్తూ ఈ ఏడాది నాలుగో సంవత్సారానికి వచ్చిన విద్యార్థులకు బాధ్యతలు అప్పగించారు.అనంతరం మాట్లాడిన ఐఈ ఈఈ కౌన్సిలర్ హిమబిందు ఈ సొసైటీ ద్వారా ఇప్పటికే ఎన్నో ఫండింగ్ ప్రాజెక్ట్స్ కూడా వచ్చాయని అన్నారు. కొత్తగా ఎన్నికైన స్టూడెంట్ వాలంటీర్లను పరిచయం చేశారు. హెచ్ వోడీలు డాక్టర్ బుజ్జిబాబు, డాక్టర్ జీఎల్ వి ప్రసాద్, డాక్టర్ సెంథిల్, డాక్టర్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

### ఆధునిక కంప్యూటర్ పరికరాలను అందజేసిన జిల్లా ఎస్పీ




ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలీసులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. పోలీస్ శాఖ ఆధునీ కరణను లక్ష్యంగా తీసుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటర్ ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ ప్రాజెక్టు కింద ప్రకాశం జిల్లా పోలీస్ స్టేషన్లకు ఆధునిక డిజిటల్ పరికరాలు అందించటం జరిగింది. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పోలీస్‌స్టేషన్ అధికారులకు ఆల్–ఇన్–వన్ కంప్యూ టర్లు, వెబ్ కెమెరాలు, ప్రింటర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్‌లో టెక్నాలజీ వినియోగం పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని, సీసీటీఎన్ఎస్, వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించేందుకు అవసరమైన ఆధునిక కంప్యూటర్లు, కెమెరాలు, ప్రింటర్లు అందించబడ్డాయన్నారు.అడిషనల్ ఎస్పీ కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, సీఐలు సుధాకర్, నాగరాజు, శ్రీనివాసరావు, విజయకృష్ణ, యన్. శ్రీకాంత్, హాజరత్తయ్య, డీటీసీ ఇన్స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణారెడ్డి ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగులో దామచర్ల సత్య

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలం వల్లూరు గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించి, ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళల ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలను కూటమి ప్రభు త్వం అమలు చేయబోతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, గ్రామపార్టీ





నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరగింది.

## ప్రభుత్వమే పొగాకు కొనుగోలు ఇదే తొలిసారి

**మొదటి పేజీ తరువాయి** ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా ఉన్న పరిశ్రమలను రాష్ట్ర సరిహద్దులను దాటించారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పతనం చేసిందన్న విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రైతులను ఆదుకోవడంలో టిడిపి ప్రభుత్వం ముందుంటుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. రాష్ట్రంలో పొగాకు, కోకో మామిడి పంట లు ఈ ఏడాది రైతులు ఎక్కువగా పండించారని, రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని, పొగాకు రైతుల వేదన అర్థం చేసుకుని రూ.270కోట్లు వెచ్చించి పొగాకు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. అనంతరం సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీతో ప్రమాణ స్వీకారాన్ని





మంత్రులు అచ్చం నాయుడు గొట్టిపాటి రవికుమార్ నిర్వహించారు. పదవులను అలంకారంగా కాకుండా రైతులకు మేలు చేసే విధంగా నిర్వహించాలని నూతన కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విప్ వినుకొండ శాసనసభ్యులు జివిఎస్ ఆంజనేయులు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్‌బాబు, మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు చేవూరి వాసురెడ్డి, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు పుట్టవారిపాలెం సర్పంచ్ సన్నెబోయిన గురుయాదవ్, అద్దంకి ఏఎంసీ చైర్మన్ పద్మావతి, నాగిని రామకృష్ణ, అట్లా పెద వెంకటరెడ్డి, చింత శ్రీధర్ సీనియర్ నాయకులు తేలప్రోలు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీపై మంత్రి పార్థసారథి నిప్పులు: 'విద్వేష రాజకీయాలు.. ఫ్యాక్షన్ డైలాగులా'

బాపట్ల, మేజర్‌న్యూస్: వైసీపీ చేస్తున్న రాజకీయాలపై మంత్రి కొలుసు పార్థసారథి నిప్పులు చెరిగారు. వైసీపీ విద్వేష రాజకీయాలు చేస్తూ, స్వాతంత్ర్య సమరయోధుల ఆత్మలను కూడా గాయపరిచేలా దిగజారుడు వ్యాఖ్యలు చేస్తోందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చీరాలలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతల భాష, తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బాధ్యత గల నాయకులు వాస్తవాలను విస్మరించి మాట్లాడుతున్నారు. గత ఐదేళ్లలో ఏం చేశారో చెప్పుకోలేక, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ విద్వేషాలు రెచ్చగొడుతోంది" అని పార్థసారథి మండిపడ్డారు. 'రప్పా రప్పా నరుకుతాం', 'కంటితో చంపేస్తాం' వంటి ఫ్యాక్షన్ డైలాగులు రాజకీయాల్లోకి ప్రవేశపెట్టి స్థాయిని దిగజారుస్తున్నారని, ఇలాంటి నాయకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సినిమాల డైలాగులతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, ఇలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.





### 'రెడ్ బుక్' బూటకం.. మద్యం దోపిడీపై వైకాపా మౌనం ఎందుకు?

'రెడ్‌బుక్ రాజ్యాంగం' అంటూ వైకాపా చేస్తున్న ప్రకటనలు పచ్చి అవాస్తవాలని పార్థసారథి కొట్టిపారేశారు. 'మా కూటమి ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మాత్రమే అమలు చేస్తోంది. వైకాపా చెబుతున్న 'రెడ్ బుక్' అనేది గత ఐదేళ్లలో వారు చేసిన తప్పులకు సంబంధించిన పద్దు పుస్తకం మాత్రమే" అని స్పష్టం చేశారు.అంతేకాకుండా, మద్యం వ్యాపారంలో వేల కోట్లు దోచుకుని, ఆ డబ్బును దుబాయ్‌కు తరలించారన్న ఆరోపణలపై వైకాపా ఎందుకు సమాధానం చెప్పడం లేదని మంత్రి నిలదీశారు. మద్యం కేసుల్లో పోలీసులు, కోర్టులు చర్యలు తీసు కుంటున్నా వైకాపా నేతలు నోరు మెదపడం లేద న్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా కాకుండా, కేవలం చట్ట ప్రకారం మాత్రమే వ్యవహరిస్తోందని పార్థసారథి పునరుద్ఘాటించారు. ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలని చూసే వారిపై చట్టపరంగా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆగస్టు 15 నుంచి ఒంగోలులో పుస్తక మహోత్సవం

### పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో మూడో పుస్తక మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు విజయవాడ బుక్ పెస్టివల్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మయ్య, మనోహర్ నాయుడు పేర్కొన్నారు. ఆగస్టు 15 నుంచి 24 వరకు విజయవాడ బుక్ ఫెస్టివల్స్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ గ్రంథాలయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. గోడపత్రికను బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. ఆగస్టు 15 నుంచి 24వ తేదీ వరకు పుస్తక మహోత్సవాన్ని పివిఆర్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన ఉంటుందన్నారు. విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మూడవ పుస్తక మహోత్సవాన్ని ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు



తెలిపారు. ఆవిష్కరణలో కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు నాయక్, కార్యదర్శి ఆర్ రామకృష్ణ ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి అలుగుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం ద్వారా త్వరితగతిన సమస్యలు పరిష్కారం

## జూనియర్ సివిల్ జడ్జి రూపశ్రీ




కనిగిరి, మేజర్‌న్యూస్: దేశం కోసం మధ్యవర్తిత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి.రూపశ్రీ నేతృత్వంలో కనిగిరి కోర్టు నుండి పామూరు బస్టాండ్ వరకు మధ్యవర్తిత్వం ప్రయోజనాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి రూపశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మధ్యవర్తిత్వం ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీరీలు డోర్ టు డోర్, బస్టాండ్, ప్రధాన కూడలిలలో ప్రజలకు కరపత్రాలు పంపిణి చేసి అవగాహన కలిగించారన్నారు. కోర్టు ప్రాంగణం నందు మధ్యవర్తిత్వం ప్రయోజనాలపై స్టాల్ ఏర్పాటు చేసి ప్రజలకు ప్రతి రోజు అవగాహన కల్పించామన్నారు. మధ్యవర్తిత్వం ద్వారానే సమస్యలు త్వరితగతిన సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయ సహాయం కోసం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ టోల్ ఫ్రీ నెంబర్ 15100కు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ ఖాజావలి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు, పారా లీగల్ వాలంటీర్లు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, మహిళా పోలీస్‌లు న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నారాయణస్వామి ఆరాధనకు ఎమ్మెల్యే ఉగ్రకు ఆహ్వానం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు గురువారం జరగనున్న నారాయణస్వామి ఆరాధన మహోత్సవం ఆహ్వానపత్రికను బుధవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అందజేశారు. కనిగిరి అమరావతి గ్రౌండ్స్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన ఇఓ,చైర్మన్ నారాయణస్వామి ఆరాధన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తప్పనిసరిగా రావాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం ఏర్పాట్లు వసతులు కల్పించాలని అదేవిధంగా దేవస్థానం అభివృద్ధికి కృషిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.



## సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డిని సన్మానించిన ఎపిటిఎఫ్ నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల సొసైటీ అధ్యక్షుడుగా నియమితులైన చెరుకుపల్లె వెంకటరెడ్డిని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఎపిటిఎఫ్)నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం సిఎస్ పురంలో వెంకటరెడ్డి నివాసంలో కలిసిన ఎపిటిఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కృషిచే యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్మానగ్రహీత వెంక టరెడ్డి, ఎపిటిఎఫ్ నాయకులు తోట శ్రీనివాసులు, జె.యస్. ఆనంద్ బాబు, షేక్ నాయబ్ రసూల్, జి.రామకృష్ణ, డి.శ్రీనివాసులు, బి.రవీంద్ర, షేక్ అహ్మద్, యన్.గాంధీ, డి.సుబ్బారాయుడు, సీఆర్పీ వి.సతీష్, హరిప్రసాద్ తదితరులు ఉన్నారు.

## డ్వాక్రా మహిళల దగ్గర అక్రమ వసూళ్లు ఆపాలి




రేపల్లె, మేజర్‌న్యూస్: మైక్రో ఫైనాన్స్ సంస్థలు మహిళల పై చేస్తున్న వేధింపులను డ్వాక్రా మహిళల దగ్గర అక్రమ వసూళ్లను ఆపాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి హెచ్చరించారు. బుధవారం రేపల్లె పట్టణంలో ఎన్టీఆర్ నగర్ నందు జరిగిన డ్వాక్రా మహిళలు, వివిధ మైక్రో ఫైనాన్స్ సంస్థల వద్ద అధిక వడ్డీలతో రుణాలు పొందిన బాధితులు, పట్టణంలో పలు డ్వాక్రా సంఘాల లీడర్లుతో మైక్రో ఫైనాన్స్ అప్పులు, అధిక వడ్డీలు,డ్వాక్రా మహిళలు దగ్గర అక్రమ వసూళ్లు అనే అంశపై ఏర్పాటుచేసిన సదస్సుకు ఐద్వా రేపల్లె పట్టణ నాయకులు కే. నాంచారమ్మ అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబాల నిర్వహణ మహిళలు బాధ్యతగా చాలాచోట్ల పెరిగిన నేపథ్యంలో పిల్లల చదువులు, ఆరోగ్యాల కోసం తప్పని పరిస్థితుల్లో అప్పులు ఊబిలోకి నెట్టబడుతు న్నారని ప్రభుత్వ బ్యాంకులు, డ్వాక్రాలో ఉన్న మహిళలకు కూడా సక్రమంగా ప్రభుత్వం లోన్లు ఇవ్వని నేపథ్యంలో ప్రైవేటు మైక్రో ఫైనాన్స్ కంపెనీలు వద్ద అధిక వడ్డీలకు సుమారు 80% వడ్డీలకు అంటే 10 వేలకు కు అదనంగా వడ్డీ 2000,20వేలుకు 12 వారాలకు 4000 రూపాయలు అదనంగా వడ్డీలు కట్టించుకొం టారని ఆరోపించారు. నిభంధనలకు విరుద్ధంగా సా6.00తర్వాత కూడా మహిళలకు ఫోనులు చేసి,ఇళ్ల వద్దకి వెళ్లి వేధిస్తున్నారని ఆరోపించారు. డ్వాక్రాలో కింద స్థాయి ఉద్యోగులు దగ్గర నుండి పై స్థాయి అధికారుల వరకు పలుచోట్ల అవినీతికి పాల్పడు తున్నారని ఆరోపించారు. బయటకు చెప్తే డ్వాక్రలో నుంచి తొలగిస్తామంటూ భయపెడు తున్నారు,డ్వాక్రాలో అవినీతి వల్ల అనేకమంది మహిళలు డ్వాక్రా సేవలకు దూరమవుతున్నార న్నారు. ఈ సదస్సులో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్,ఐద్వా రేపల్లె పట్టణ నాయకులు, కాలనీ అభివృద్ధి కమిటీ కన్వీనర్ వి.దనమ్మ, సభ్యులు ఎస్ కే.ఫర్జానా, స్వావమ్మ, వనజాక్షీ, ఇతర ప్రజా సంఘాల నాయకులు కేవీ. లక్ష్మణరావు,డి.అగస్టిన్ పాల్గొన్నారు.



## యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రామగోపాలపురంలో ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 పథకంలో భాగంగా మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని డిఆర్‌సి ఒంగోలు వారు కోఆర్డినేటర్ రజనీకుమారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌సి వ్యవసాయ అధికారిణి శైలజ మాట్లాడుతూ కంది పంటకు తగు సలహాలు, సూచనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌సి కోఆర్డినేటర్ రజని కుమారి నేతృత్వంలో కంది మిని కిట్ ప్యాకెట్స్ రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల మండల వ్యవసాయ అధికారిణి తమ్మినేని శిల్ప, వ్యవసాయ శాఖ, వెటర్నరీ సిబ్బంది, దేవి రెడ్డి రామిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

## సైలెన్సర్ మార్చిన వారికి ఎస్ఐ కౌన్సిలింగ్



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టంగుటూరులో ద్విచక్ర వాహనలకు సైలెన్సర్లను పెద్దగా సౌండ్ వచ్చే విధంగా మార్చి ప్రజలకు కల్పిస్తున్న వాహనదారులకు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు బుధవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ద్విచక్ర వాహనదారులను పట్టుకొని వాహనా లైసెన్సర్లను తీపించి వారందరి కౌన్సిలింగ్ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు సైలెన్సర్లను మారిస్తే అలాంటి వ్యక్తుల వాహనాలను స్వాధీనం చేసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి చెల్లుబాటే డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దని, ట్రాఫిక్ నియామకాలు పాటించాలని తెలిపారు, వాహనదారులు అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ నిబంధనలను పాటించి తమ గమ్యాలకు క్షేమంగా చేరుకోవాలని ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## కాశినాయన ఆశ్రమంలో భోజనం ఏర్పాటు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు భోజనం ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు వేదమంత్రాలు స్వామివారికి అభిషేకం చేపించారు. అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, పేదలు, నిరుపేదలు ఇంటిదగ్గర వసతిలేని పరిస్థితులు అనుకూలించని అవ్వ తాతలకు దాత విశ్రాంత అధ్యాపకులు రెడ్డి ఆంజనేయ రెడ్డి వారి ధర్మపత్ని రమాదేవిలు పేదల కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు. భోజనం ఏర్పాటు చేసినందుకు శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన అన్న వితరణ సేవాశ్రమ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. దాతలు ప్రతి బుధవారం పేదలకోసం భోజనం ఏర్పాటు కొరకు ఆర్థిక సాయం అందించాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత లెక్చరర్ వడ్డీ వీరారెడ్డి, విశ్రాంత సూపర్డెంట్ పాలుగుల్ల కాశిరెడ్డి, వేమన తపోవనం వ్యవస్థాపకులు పూనూరు హనుమంత రెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బియస్ నారాయణరెడ్డి, సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు టీ కొట్టు నారాయణమ్మ, చిల్లర కొట్టు లక్ష్మీదేవమ్మ, రామకృష్ణ, ధ్యాన మందిరం అధ్యక్షులు పోలయ్య, తిరుమల టింబర్ డిపో యజమాని షబ్బీర్, తంబళ్లపల్లె మాజీ సర్పంచ్ రమణమ్మ, వైజా విశ్రాంత జిల్లా సర్వేయర్ రెడ్డి మల్లారెడ్డి, విశ్రాంత ఆర్మీ ఉద్యోగి లింగారెడ్డి, కాశినాయన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారానికి రైతుల ఎదురుచూపులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లె గ్రామానికి చెందిన పలువురు రైతులు గత సంవత్సరం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి మినుము పంట వేయగా అకాల వర్షాలకు కోతదశలో మినుము పంట పూర్తిగా దెబ్బతిని మిముము వేసిన రైతులు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి వేసిన మినుము పంట చేతికి రాకుండా పోవడంతో వ్యవసాయ అధికారులు పరిశీలించి ఉన్నతాధికారులకు విషయాన్ని నివేదించి నష్టపరిహారం అందేలా చూస్తామని మినుము పంట నష్టాన్ని అంచనా వేసి నమోదు చేసుకున్నారు. మినుము పంట వేసినపుడు రైతులు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా నమోదు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు ఇ.వి.రమణను వివరణ కోరగా ఆగస్టునెలలో ఫసల్ భీమా,పంట నష్టపరిహారం చెల్లించే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.

## చంద్రబాబు మోసాన్ని ఇంటింటికి తెలియజేయాలి




ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియో జకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుర్రా మధు సూదన్ యాదవ్ ఉలవపాడులో జరిగిన మండలస్థాయి సమావేశంలో మాట్లాడుతూ బాబు చేసిన మోసాన్ని ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని వైయ స్సార్ పార్టీ శ్రేణులకు బుధవారం ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగవ వార్డులో 'సుపరిపాలన తొలి అడుగు'



అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నాలుగో వార్డ్ కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ అన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని నాలుగో వార్డ్ లో "సుపరిపాలన తొలిఅడుగు" కార్యక్రమం బుధవారం సాయంత్రం నిర్వహించారు. వార్డులోని ఇంటింటికి పర్యటిస్తూ గడిచిన ఏడాది కాలంలో అమలుపరిచిన సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధిని వివరించారు. త్వరలో అమలు పరచమన్న పథకాలను వివరించారు. రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ధూళిపాళ్ల వెంకటరత్నం, శివకుమారి, మాగులూరి గోపాలకృష్ణమూర్తి, బాచిన సురేష్ బాబు, భాగ్యమ్మ, తదితరులు ఉన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# చీరాల మున్సిపల్ ఛైర్మన్‌గా 'మించాల'

**వీడిన మునిసిపల్ చైర్మన్ పదవిపై ఉత్కంఠ - కౌన్సిలర్ల ఏకగ్రీవ నిర్ణయంతో ఛైర్మన్ కుర్చీ కైవసం**

**నేడు జరగనున్న వైస్ చైర్మన్ ఎన్నిక - అధిష్టానం నిర్ణయం మేరకే ఛైర్మన్ ఎన్నిక: మంత్రి పార్థసారథి**









చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. 19 వార్డు తెదేపా కౌన్సిలర్ మించాల సాంబశివరావు నూతన చైర్మన్‌గా ఏకగ్రీవ ఎన్నికయ్యారు. ఎన్నికల గంగాధర్ గౌడ్ సమక్షంలో జరిగిన ఓటింగ్ పక్రియలో పార్టీ అధిష్టానం పంపిన సీల్డ్ కవర్‌తో జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి చీరాలకు చేరుకొని ఎన్నిక పక్రియను సమీక్షించారు. ఇక 19 వార్డు కౌన్సిలర్ సాంబశివరావును పేరును ఎంపి కృష్ణ ప్రసాద్ ప్రతిపాదించడంతో సభ్యులందరూ ఆమోదం తెలిపారు. మరోపక్క జరగాల్సిన వైస్ చైర్మన్ ఎన్నిక అనివార్య కారణాలతో వాయిదా పడినట్లు అధికారులు తెలిపారు. నూతన చైర్మన్ సాంబశివరావుకు మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే లతో పాటు, పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయం మేరకే చైర్మన్‌గా సాంబశివ రావు ఎంపిక జరిగిందన్నారు. కూటమి ప్రభు త్వంలో ఇక నుంచి చీరాల మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడుస్తుందని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నూతన చెర్మన్ సాంబశివరావు కృషి చేయాలని కోరారు. ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ పాలకవర్గంలో జరుగుతున్న అక్రమాలు అన్యాయాలను అరికట్టాలని ఉద్దేశంతో చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసంతో వారిని పదవి నుంచి దించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, పట్టణ ప్రజల సమస్యలు కూడా తొలగనున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ మెజార్టీ సభ్యుల ఆమోదం, అధిష్టానం నిర్ణయం మేరకే ఎన్నుకో వడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో చీరాల పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో 'మించాల' కచ్చితంగా పని చేస్తారన్నారు.



## అట్టహాసంగా సంతమాగులూరు ఏఎంసి ఛైర్మన్‌గా తేలప్రోలు రమేష్ ప్రమాణ స్వీకారం

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా తేలప్రోలు రమేష్‌బాబు ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అట్టహాసంగా నిర్వహించారు. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం ఏఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్ మాట్లాడుతూ రైతు సమస్యలను తీర్చడంలో ముం దుంటానని మార్కెట్ కమిటీ నిర్వాహణలో ఎటువంటి లోపాలు లేకుండా సమర్థవం తంగా నిర్వహిస్తానని, రైతు సమస్యలపై దృష్టి సారిస్తామని తెలిపారు. కొమ్మలపాడు మక్కెన వారిపాలెం కుందుర్రు మామిళ్ళ పల్లి గ్రామాల్లో మిర్చి పంటను రైతులు అధికంగా పండిస్తు న్నారని రానున్న రోజుల్లో ప్రభుత్వ సహకారంతో దళారీ వ్యవస్థ లేకుండా మిర్చి



రైతులను ఆదుకోవడం కోసం ప్రయత్నాలు ప్రారంభిస్తామన్నారు. రమేష్‌బాబు ఛైర్మన్‌గా మరో 14 మంది డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం నిర్వహించారు. డైరెక్టర్లుగా గుమ్మనపల్లి సుభాని గుంజి అంకమ్మ కాట్రగడ్డ వరలక్ష్మి జొన్నలగడ్డ లక్ష్మి చనిపోయిన నాగేశ్వరమ్మ మేడ వెంకటేశ్వరరావు కుంచెపు నాగేశ్వరమ్మ మూడవత్ మీరాభి షేక్ రిజ్వానా పులి అంజమ్మ తాళ్ల గోవిందమ్మ ప్రమాణం చేయగా మార్కెట్ కమిటీ ఎక్స్ అఫీషియో సభ్యులుగా మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు పుట్టవారిపాలెం సర్పంచ్ సన్నెబోయిన గురుయాదవ్ ప్రమాణం చేశారు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర విప్ వినుకొండ శాసనసభ్యులు జివిఎస్ ఆంజనేయులు నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకటరెడ్డి చేవూరి వాసురెడ్డి నాగిని రామకృష్ణ అద్దంకి ఏఎంసీ చైర్మన్ పద్మావతి టిడిపి సీనియర్ నాయకులు తేలప్రోలు శ్రీను కుందుర్రు సొసైటీ అధ్యక్షులు కొప్పుకా కొండలు తదితరులు పాల్గొన్నారు.





# గ్రామలాభివృద్ధి నా బాధ్యత: ఎమ్మెల్యే దామచర్ల

**మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి - అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు అందిస్తాం**

**ఉలిచి, బొద్దులూరిపాలెం, గుండాయిపాలెం, దేవరంపాడులో 'సుపరిపాలనలో తొలి అడుగు'**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు మండల పరిధిలోని ఉలిచి, బొద్దులూరివారిపాలెం, గుండా యిపాలెం, దేవరంపాడు హరిజనవాడు, దేవరం పాడు గ్రామాల్లో 'సుపరిపాలనలో తొలిఅడుగు'లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. ముందుగా గ్రామాల నాయకులు, కార్యకర్తలు దామచర్ల సాదర స్వాగతం పలికారు. అనంతరం డిజే ఇంటింటికి పర్యటించారు. ఏడాది పాలనపై ముద్రించిన కరపత్రాలను అందజేసి వివరించారు. గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే గ్రామాల్లో డ్రైన్లు, రోడ్లు, సైడ్ కాలువ పనులు ముమ్మరం చేస్తున్నట్ల వివరిం చారు. ఏడాదిలోనే ఒంగోలు నియోజకవర్గ అభివృ ద్ధికి విశేష కృషి చేసినట్లు తెలిపారు. అర్హులందరికి రేషన్ కార్డులు, పింఛన్లతో పాటు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని, ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు. దామచర్ల వెంట ముఖ్య నేతలు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.







రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం కేంద్ర కార్మిక, ఉపాధి, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయని, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం వెంట సహచర సభ్యులతో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ఉన్నారు. స్వర్ణాంధ్ర విజన్ – 2047పై ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ నివేదిక ఆవిష్కరణలో ఎంపి మాగుంట పాల్గొన్నారు.

# ఘనంగా మండవ మురళీకృష్ణ జన్మదినోత్సవ వేడుకలు

**కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

**భారీగా హాజరైన అభిమానులు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ పారిశ్రామికవేత్త కమ్మవారి సేవా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ జన్మదిన వేడుకలు ఒంగోలు బృందావన కల్యాణ మండపంలో అట్టహాసంగా జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా మండల మురళీకృష్ణ అభిమానులు శ్రేయోభిలాషులు వ్యాపారవేత్తలు శాలువాలతో, భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు హాజరై మండవ మురళీకృష్ణతో కేక్ కట్ చేయించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ అక్షర కాలంలోనే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కమ్మ సేవా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షునిగా ఉంటూ విస్తృతమైన సర్వీస్ నిర్వహిం చడం అభినందనీయమన్నారు. తన సేవా కార్యక్రమాలతో ఎంతో మందికి ఆప్తుడిగా మారారని పేర్కొ న్నారు. తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్తగా పార్టీ ఎదుగుదలలో మండవ మురళీకృష్ణ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. మండల మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతోమంది తనపై ఉంచిన అభిమానానికి హాజరై ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రముఖ గాయకుడు నూక తోటి శరత్ ఆధ్వర్యంలో శరత్ టాక్‌షో యూట్యూబ్ ఛానల్‌ను దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు.



మండవ మురళీకృష్ణ తనయుడు యువ పారిశ్రామిక వేత్త మండవ సాయిసుందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గుండ్లకమ్మ సాహిత్య సేవా సమాఖ్య అధ్యక్షులు మండవ సుబ్బారావు అధ్యక్షుడిగా వ్యవహరించారు. పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు యక్కల తులసీరావు, మంత్రి శ్రీనివాసరావు, చుంచు శేషయ్య, డాక్టర్ గుండవరపు రాఘవ, డాక్టర్ మండవ కమలా సుభాష్, అలా హనుమంత రావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, కామేపల్లి శ్రీనివాసరావు, మారెళ్ల సుబ్బారావు, కొల్లా మధు, శివం ఫౌండషన్ శ్రీహరి, సూర్యశ్రీ ట్రస్ట్ సర్దార్, షేహనాజ్, పావులూరి పద్మజ, మండవ లావణ్య, షేక్ సర్దార్ భాష, బొడ్డపాటి వెంకట్, కొఠారి నాగేశ్వర రావు, నల్లూరి మోహనరావు తెలుగు దేశం, జనసేన ప్రతినిధులు, ఒంగోలు పట్టణంలోని పలు సంగీత సాహిత్య సేవా సంస్థల నిర్వాహకులు ప్రము ఖులు, తదితరులు హాజరయ్యారు.

# సంపూర్ణరావు కుటుంబానికి అండగా ఉంటాం: ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల: అంకితభావంతో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని కోల్పోవడం తీరని లోటని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పేర్కొన్నారు. బాపట్ల జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వహించిన ఏమ్. సంపూర్ణ రావు ఇటీవల ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సంఘటనకు సంబంధించి ఆయన కుటుంబానికి యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ. 42 లక్షల భీమా చెక్కును జిల్లా ఎస్పీ మృతుని సతీమణి మార్తమ్మ కి బుధవారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్వయంగా అందజేశారు. సంపూర్ణ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన కుమారుడు పృథ్వీరాజ్, కుమార్తె మౌనిక చదువుల గురించి ఆరా తీశారు. కుటుంబానికి అందవలసిన బెనిఫిట్లు, ఎదుర్కొం టున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అంకిత భావంతో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బం దిని కోల్పోవడం తీరని లోటని, వారి కుటుంబానికి పోలీస్ శాఖ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటా మని భరోసా కల్పించారు. కారుణ్య నియామక ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబ ంధిత అధికారులను ఆదేశించారు. ఈ భీమా నగదు చీరాల మండలంలోని గవినివారిపాలెం శాఖ యూనియన్ బ్యాంకులోని పోలీస్ శాలరీ ప్యాకేజ్ అకౌంట్ ద్వారా యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కింద మంజూరైంది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏఆర్ డీఎస్పీ విజయసారది పర్యవేక్షణలో వేల్ఫేర్ ఆర్ఐ మౌలుద్దీన్ సంబంధిత బ్యాంకు, ఇన్సూరెన్స్ సంస్థలతో సమన్వయం చేసి, భీమా నగదు వేగంగా బాధిత కుటుంబానికి అందేలా చర్యలు తీసుకున్నారు. ఏఆర్ డీఎస్పీ విజయసారది, వేల్ఫేర్ ఆర్ఐ మౌలుద్దీన్, ఎం.టి ఆర్ఐ శ్రీకాంత్, మృతుని సోదరుడు ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.



## మండలం ఎస్‌సిసెల్ అధ్యక్షులుగా జంగం వాసు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వేమవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరేపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జంగం వాసు కు భట్టిప్రోలు మండలం వైఎస్ఆర్సిపి ఎస్ సి సెల్ అధ్యక్షులుగా నియమించబడ్డారు. ఈ నేపథ్యంలో మండలంలోని వైఎస్ఆర్సిపి శ్రేణులు జంగం వాసు ను వేమవరం గ్రామములో దుశాలవాళ్ళతో,పూల బొకేల తో పూలదండలతో వైసీపీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు యన్నం సురేష్, కనపర్తి సుమంత్, కౌశిక్,యలవర్తి ప్రవీణ్,కార్తీక్,హరికృష్ణ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి చర్యలు

**- మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో మౌళిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. 10వ వార్డు పాతూరులో వీధిలైట్స్ సక్రమంగా వెలగక త్రాగునీటి పైపులైన్లకు లేకేజీలు, పారిశుద్య సమస్యలపై స్థానికులు మంగళవారం రాత్రి మున్సిపల్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ స్పందించి మున్సిపల్ అధికారులతో కలిసి బుధవారం పాతూరులో పర్యటించారు. అనంతరం పైపు లైన్ల లేకేజీలను పరిశీలించి లేకేజీలు లేకుండా అడ్డుకట్ట వేయాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పారిశుధ్య కార్మికులుకు,అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు అధికారులకు సహకరించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ మాధవ రావు, సచివాలయం శానిటరీ సెక్రటరీ రమణా రెడ్డి, స్థానిక నాయకులు బుజ్జి (రిపోర్టర్ )మురళి కృష్ణ, మహిళా నాయకురాలు షకీలా, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణంలో విజిలెన్స్ దాడులు





రేపల్లె, మేజర్‌న్యూస్: ఎరువుల దుకాణ దారులు తప్పనిసరిగా లైసెన్స్ పొంది విక్ర యాలు నిర్వహించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు (ఎన్టీఆర్ జిల్లా మైలవరం) పి శ్రీనివాసరావు సూచించారు. బుధవారం రేపల్లె మండలంలోని ఎరువులు, పురుగుమందులు, విత్తనాల దుకాణాలలో వ్యవసాయ శాఖ విజి లెన్స్ వారు సంయుక్తంగా తనిఖీలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ యూరియా అధిక ధరలకు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఎరువులు కొన్న ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని సూచించారు. అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాలం చెల్లిన విత్తనాలను మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనిఖీలలో భాగంగా రూ. 18,500/- విలువగల బయోలను, సూక్ష్మధాతు ఎరువులను నిలుపుదల చేశారు. ఈ తనిఖీలలో వారి వెంట రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి , విజిలెన్స్ అధికారులు మండల వ్యవసాయాధికారి ఎ. మహేష్ బాబు వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్ పాల్గొన్నారు.

## మార్కెట్ వద్ద చెత్తను తొలగించాలి





రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని పెద్ద కూరగాయల మార్కెట్ వద్ద వ్యాపారులు మిగిలి పోయిన కూరగాయలను ఆకుకూరలను రోడ్డు ప్రక్కన వేయడం వల్ల అవి కుళ్ళిపోయి దుర్వాస న వస్తుందని పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ సాంబశివరావుకు బుధ వారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భం గా పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ కూరగాయల మార్కె ట్ వద్ద వ్యర్థాలను వేయడం వల్ల అవి కుళ్లిపో యి దుర్వాసన వెదజల్లుతుందని అటుగా నివాస గృహాలకు వెళ్లాల్సిన మహిళలు ఈ వాసనను భరించలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. ఆ ప్రక్కనే పటేల్ స్కూల్ విద్యార్థులు కూడా దుర్వాసనను పీల్చి అనారోగ్యాల పాలు అవుతున్నారని తెలిపారు. మురుగు కాలువలలో మురుగుపారుదల లేకపోవడం వల్ల వర్షం పడి న రోజు వర్షపు నీటికి తోడుగా మురుగు నీరు ప్రధాన రహదారులపై ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతుందని తద్వారా పట్టణ ప్రజలు అనా రోగ్యాలు పాలవుతున్నారని కాలువలో పూడిక నుక తీసి మురుగు నీరు ప్రవహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు స్పందించి మార్కెట్ వద్ద గల చెత్తను ప్రతిరోజు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ వేదిక నాయకులు సాయి కృష్ణమాచార్యులు, కళ్యాణి, దేవయాని, ఆనంద్, స్థానిక మహిళలు శ్రావణ సంధ్య, జయంతి, సుజాత, అంజలి, శివ పార్వతి, రత్నకుమారి, సుచరిత, సరస్వతి, మాధవి పాల్గొన్నారు.



## ఓలేరు, గొరిగపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఓలేరు,గొరిగపూడి గ్రామాలలో పొలం పిలుస్తోంది బుధవారం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ,వరి నారుమడుల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. నారు మడుల్లో తగినంత నీరు ఉండే విధంగా చూసుకోవాలి అని సూచించారు. నారు మడిలో వేయాల్సిన పోషకాలు అందించటం ద్వారా ఎటువంటి సూక్ష్మ ధాతు లోపాలు రాకుండా జాగ్రత్త పడవచ్చు అని తెలియచేశారు. నారు మడిలో చీడపీడల యాజమాన్య పద్ధతులు వివరించారు. వెద పద్ధతిలో నాటిన రైతులు,వెదపెట్టిన 24 గంటలలో పెండి మిథాలిన్ 1 లీ, ఎకరానికి పిచికారీ చేసుకోవటం ద్వారా,కలుపు మొక్కలు రాకుండా నివారించ వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇఓలు కారంకి లక్ష్మీ ప్రసన్న,టి.అఖిలలు,విహెచ్ఎలు జి.జ్యోతి,ఎన్.కవిత,గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇమ్మడిచెరువు, రామగోపాలపురం...



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రామగోపాలపురం, ఇమ్మడి చెరువు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలక్ష పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి తమ్మినేని శిల్ప పాల్గొన్నారు. వ్యవసాయ అధికారిణి మాట్లాడుతూ ప్రతి రైతు పంట చేసిన తర్వాత ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. అలాగే క్రాఫ్ ఇన్సూరెన్స్ ( ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన)లో ఆరు పంటలకు మన జిల్లాలో నోటిఫైడ్ క్రాప్స్ కింద ఇచ్చారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకానికి అర్హత పొందాలంటే ప్రతి రైతు ఆధార్ భూమికి అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. వస్తుందని తెలిపారు. రైతులకు కంది మిని కిట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, దేవి రెడ్డి రామిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బోధనంపాడు, వీరాయపాలెం గ్రామాల్లో ...



కురిచేడు, మేజర్‌న్యూస్: అన్నదాత సుఖీభవ పథకంలో పేరు లేనటువంటి రైతులు రైతు సేవ కేంద్రం నందు గ్రీవెన్స్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బుధవారం బి.సంపత్ కుమార్ తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంను కురిచేడు మండలంలోని బోధనంపాడు పడమర వీరాయిపాలెం గ్రామాలలో ఉన్న రైతు సేవా కేంద్ర పరిధిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ మాట్లాడుతూ రైతులు నల్ల బర్లీ పొగాకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. కౌలుకి పొలం తీసుకొని వాస్తవంగా సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రం (కౌలు కార్డు) గ్రామ రెవెన్యూ అధికారులని సంప్రదించి తీసుకోవాలని తెలిపారు. రైతులు పంటల బీమా కట్టడానికి చివరి తేది జులై 31, వరి పంటకి చివరి తేది ఆగష్టు 15 అని తెలిపారు. ఈ పంట నమోదు గురించి రైతులకి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సిబ్బంది అనురాధ, హారిక గ్రామంలోని రైతుల పాల్గొనడం జరిగింది.

## వ్యవసాయ ఉత్పత్తులలో అధిక దిగుబడులు



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి రైతు వ్యవసాయ ఉత్పత్తులలో అధిక దిగుబడులు సాధించడానికి వ్యవసాయశాఖ అధికారులు సూచనలను సలహాలను తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి సుమంత్ కోరారు బుధవారం తుమ్మల గ్రామం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహి ంచారు . ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ నారుదొడ్ల యాజమాన్యం కౌలు రైతు కార్డు ఆవశ్యకత పురుగుమందులు ఎరువులు యాజమాన్యం సాగుకు సరైన రకమును ఎంపిక చేసుకోవడంపై రైతులకు అవగాహన కల్పించారు. నారుమళ్ళలో ఇనుము జింకు లోపం గమనించి నివారణ చర్యలు చేపట్టవలసినదిగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రేపల్లె మేజర్ న్యూస్: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీ అమలుచేయకపోతే గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి తేడా ఏమి లేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి అన్నారు. రేపల్లె పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ వద్ద ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సిపిఎం పార్టీగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మంచి ప్రభుత్వం అంటు గోప్పులు చెప్పుకుంటూ కార్మికులను రోడ్డునా పడవేయటం సుపరిపాలన కాదన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు గత ప్రభుత్వం వేతనాలు పెంచకుండా ఒప్పందాలు చేసుకొని మోసం చేసిందని మేము వస్తే వేతనాలు పెంచడమే కాదు ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేస్తామని హామీలు ఇచ్చి ఇప్పుడు కనీసం పనినీ గుర్తించి స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు జిఓ నెంబర్ 36 ప్రకారం ఇవ్వమంటే కూటమి ప్రభుత్వానికి చేతులు రావడం లేదని ఎద్దేవా చేశారు.డబ్బులు లేవంటూ వాయిదాలు వేస్తున్నారు.సంపద సృష్టిస్తాం




సుపరిపాలన అందిస్తాం అని రోజు ముఖ్యమంత్రి మాటలు ప్రకటనలకే పరిమితమా కార్మికులకు ఇచ్చిన హామీలు ప్రకారం వేతనాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం కార్మికులను మోసం చేసిందన్నారు.ఇంజనీరింగ్ కార్మికుల చేస్తున్న పోరాటం న్యాయమైందని సిపిఎం పార్టీగా మద్దతుగా నిలబడతామని అన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో అర్హులైన అందరికి సంక్షేమపథకాలు అని చెప్పి కోతలు వేశారు తల్లికి వందనం లాంటివి చిరు కార్మికులకు అందలేదని రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించినప్పటికీ,నూతన రేషన్ కార్డులు ఇవ్వటంలో జాప్యం వల్ల అనేకమంది సంక్షేమ పథకాలకు దూరమవు తున్నారన్నారు. రాష్ట్రంలో విద్యారంగంలో మార్పుల వల్ల విద్యార్థుల మీద అదనంగా ఫీజులు భారం పడుతుందని డిగ్రీ అడ్మిషన్స్ ఆలస్యం అవటం వల్ల విద్యార్థులు నష్ట పోతున్నారు వెంటనే డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభించాలి, ప్రభుత్వం విద్య,వైద్యం అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె శిబిరంలో యూనియన్ అధ్యక్షులు డి ప్రభాకరరావు,వర్కర్స్ ఎన్.రవి,వాసు,కె.రాఘవేంద్రరావు,సుబ్బారావు,అన రాష గీత,శివ తదితరులు పాల్గొన్నారు.సమ్మె శిబిరానికి మద్దతు ప్రకటించిన వారిలో సిపిఎం, ప్రజా సంఘాలు,సిఐటియు డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ తదితర సంఘాల నాయకులు సిహెచ్.మణిలాల్, కెవి.లక్ష్మణరావు,బి.అగస్టిన్, కే.రమేష్, వై.నవీన్, జి.దానియేలు కే వెంకట్ తదితరులు ఉన్నారు



## ఐలవరంలో వరల్డ్ యూత్ స్కిల్ డే వేడుకలు

భట్టిప్రోలు,మెజర్న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళ,బుధవారం నాడు వరల్డ్ యూత్ స్కిల్ డే ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహన్ రావు మరియు ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్స్ చిన నాంచారయ్య, తిరుమల దేవి మరియు ఇందిరా దేవి విద్యార్థులకు స్కిల్ ఎడ్యుకేషన్ ఉపయోగాల గురించి వివరించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువత నైపుణ్యాలను పెంచుటకు చేపట్టే కార్యక్రమాలను వారు నిర్వహించడం జరిగింది వాటిలో భాగంగా డ్రాయింగ్,క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యయతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని విద్యార్థులను అభినందించడం జరిగింది.

## బీజేపీలో చేరిన 'జువ్వి రాము'



అద్దంకి, మేజర్న్యూస్:తింగర కొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వైకాపా నాయకులు జువ్వి రాము బుధవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకున్నారు. దేశ అభివృద్ధి కోసం నరేంద్రమోడి అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో పార్టీ ప్రజలలో విస్తరిస్తున్న తీరు మరియు అద్దంకి నియోజకవర్గంలో పార్టీ రోజు రోజుకు ఎదుగుతున్న తీరు దృష్ట్యా పార్టీలో చేరుతున్నట్లు జువ్వి రాము ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండముది బంగారుబాబు, కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ పరుచూరి శ్రీనివాసరావు మరియు అద్దంకి నియోజకవర్గ ప్రముఖ నాయకులు జాగర్లమూడి యలమందరావు ఉన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ వైద్య శాఖ మంత్రి సత్యకుమార్, రాష్ట్ర సంఘటన్ మంత్రి మధుకర్ జి, రాష్ట్ర బి.సి మోర్చా అధ్యక్షులు రొంగల శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు.

## శానిటేషన్ పనులు చేసేటప్పుడు సంబంధిత కిట్లు ధరించాలి: ఎంపిడివో



నిజాంపట్నం, మేజర్న్యూస్: శానిటేషన్ వర్కర్లు శానిటేషన్ పనులకు వచ్చే సమయంలో భద్రత కోసం శానిటేషన్ కిట్లు ధరించి ఉండాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి సూచించారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శానిటేషన్ వర్కర్లకు కిట్లు ను ఆమె అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యర్థాలు ఏరుకునేవారు మరియు పారిశుద్ధ్య కార్మికులకు వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, పి పి ఈ కిట్లు సామాజిక భద్రత, ఆర్థిక చేరిక, ఆరోగ్య ప్రయోజనాలు, నైపుణ్య మెరుగుదల శిక్షణ అందించడం ద్వారా వారికి సాధికారత కల్పించడానికి ఉద్దేశించిన ప్రభుత్వ పథకం అన్నారు. మరియు వృత్తిపరమైన ఫోటో ఐడి కార్డులు జారీ చేయాలని ఆమె తెలిపారు. వ్యక్తిగత రక్షణ పరికరాలు అందించడం ఆయుష్మాన్ భారత్ కింద ఆరోగ్య భీమాను కార్మికులు పొందే లా చెయ్యాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, బాలాజీ పలెం పంచాయతీ కార్యదర్శి గోపికృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గుటూరి రంగారావు మృతికి అన్నా ఘన నివాళి

మార్కాపురం, మేజర్న్యూస్: మార్కాపురం టౌన్ 27వ బ్లాక్ నందు గుటూరి రంగారావు మృతిచెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు రంగారావు పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## వైసిపి రాష్ట్ర కమిటీలో లింగంగుంట్ల రాములుకు చోటు



పుల్లలచెరువు, మేజర్న్యూస్: వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కమిటీలో ఎస్సీలకు నేతలకు పెద్ద పీట వేశారు. ఏకంగా రాష్ట్ర ఎస్సీ కమిటీ జాయింట్ సెక్రటరీగా పుల్లలచెరువు వైస్ ఎంపీపీకి చోటు కల్పించారు. పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం ప్రకటి ంచింది. రాష్ట్ర ఎస్సీ విభాగ కమిటీలో జాయింట్ సెక్రటరీగా పుల్లలచెరువు మండల సీనియర్ నాయకుడు వైస్ ఎంపీపీ లింగం గుంట్ల రాములు నియమితులయ్యారు. తనను నమ్మి తన కష్టాన్ని గుర్తించి తనకు రాష్ట్ర కమిటీలో పదవి కల్పించినందుకు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కి పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీకి అనుకూలంగా విదేయుడై పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర కమిటీలో పదవి వచ్చినందుకు పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. ఎస్ఆ ర్సీపీ రాష్ట్ర కమిటీలో ఎస్సీలకు నేతలకు పెద్ద పీట వేశారు. ఏకంగా రాష్ట్ర ఎస్సీ కమిటీ జాయి ంట్ సెక్రటరీగా పుల్లలచెరువు వైస్ ఎంపీపీ కిచోటు కల్పించారు. పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహ న్రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం ప్రకటించింది. రాష్ట్ర ఎస్సీ విభాగ కమిటీలో జాయింట్ సెక్రట రీగా పుల్లలచెరువు మండల సీనియర్ నాయ కుడు వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు నియమితులయ్యాడు. పార్టీకి అనుకూలంగా విదేయుడై పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర కమిటీలో పదవి వచ్చినందుకు పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

## చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం



ముండ్లమూరు, మేజర్న్యూస్: రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను అన్నారు. మండలంలోని బొప్పుడివారిపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బుధవారం నిర్వహి ంచారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఏడాది కూటమి పాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకమును టిడిపి ప్రభుత్వం అందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఎంఇఓ తనిఖీ



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మండలంలోని ఆరేపాలెం, సిఎస్ పురం ఎస్టీ ప్రాథమిక పాఠశాలలను ఎంఇఓ ఆర్.కొండారెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిశీలించి నిర్వాహకులకు పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలని విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ తీసుకుని విద్యాభివృద్ధికి కృషిచేయాలని ఎంఇఓ ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా ఈనెల 21వ తేది నుండి 26వతేది వరకు 1, 2 తరగతులు భోదించే ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు విద్యావ్యవస్థలో ప్రభుత్వలక్ష్యాన్ని సాధించేలా కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## 4వ రోజు మున్సిపల్ కార్మికుల సమ్మె

గిద్దలూరు, మేజర్న్యూస్: తమ డిమాండ్లు పరిష్కారం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సమ్మె నాలుగవ రోజు కొనసాగింది. సమ్మెలో భాగంగా ఈరోజు పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు స్థానిక సిఐటియు కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.మురళి, సిఐటియు నాయకులు టీ.ఆవులయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు, పారిశుధ్య కార్మికులు చేస్తున్న ఆందోళనను ఇరవైంపజేసి సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. ఏదైతే గత సమ్మె కాలపు ఒప్పందాలు ఉన్నాయో వాటికి జీవోలు ఇవ్వాలని అన్నారు. కార్మికుల కొందరికి శరత్ లేకుండా సంక్షేమ పథకాలు, రిటైర్డ్ వయసు 62 సంవత్సరాల పెంపుదల, రిటైర్డ్ అయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడం, పెన్షన్ సౌకర్యం కల్పించడం, కార్మికుడు చనిపోతే ప్రమాద బీమా అమలు, కోవిడ్ కార్మికులకు జీవో నెంబర్ ఏడు ప్రకారం రూ.15వేలు వేతనాలు చెల్లింపు, కోవిడ్ కార్మికులందరినీ ఆప్కాస్లో చేర్చడం, ఆప్కాస్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.రవి, ఐ.చంటయ్య, పి.మస్తాన్ రెడ్డి, కమలమ్మ, చెన్నమ్మ పాల్గొన్నారు.

## లక్ష్మణ్రెడ్డిని అభినందించిన జడల రమేష్

చిన్నగంజాం, మేజర్న్యూస్: హనుమంతుడి ఆశీస్సులతో మున్నం లక్ష్మణ్ రెడ్డి రచించి స్వరపరిచిన హిందువుగా జన్మించి హిందువుగా జీవించు పాట అత్యధిక వినదగ్గదిగ పాటగా రికార్డు సృష్టిస్తూ ఒక కొత్త అధ్యాయం సాదించిందని ప్రముఖ భక్తి గీతాలు గాయకుడు జడల రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని మున్నం వారిపాలెం లక్ష్మణ్ రెడ్డి గృహనికి జడల రమేష్ వేతెంచి అభినందించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పోలేరమ్మ ఆలయాన్ని సందర్శించి ఆశీస్సులు పోందారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రామలింగారెడ్డి, శ్రీను, మూలగాని నరసింహారెడ్డి, మరుపాల నాగార్జున రెడ్డి, ఎన్.శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



# నూతన సొసైటీ అధ్యక్షులను సన్మానించిన లలిత్‌సాగర్



దర్శి, మేజర్‌న్యూస్: రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించి దళారుల వ్యవస్థను నిర్మూలించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొసైటీలకు అధ్యక్షులు నియమించడం జరిగిందని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అన్నారు. దర్శి లోని తన నివాసంలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కడియాల లలిత్ సాగర్ మాట్లాడారు. ఇంటింటికి సుపరిపాలన తీసుకు వెళ్లాలని కోరారు. ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజల్లో చైతన్యం కలిగించాలని కోరారు. ప్రతి ఇంటికి మన పథకాలు సక్రమంగా వెళుతున్నాయా లేదో చూడాలన్నారు. కార్యకర్తలు నాయకులు ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సొసైటీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన దర్శి కలవకొలను చంద్ర శేఖరబాబు, పసుపుగల్లు పి.శ్రీనివాస రెడ్డి, ఈస్ట్ వెంకటాపురం డి.కృష్ణలను డాక్టర్ లలిత్ అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ లలిత్ మాట్లాడుతూ సొసైటీలు రైతుల సేవా సంఘాలుగా సేవలందించాలి డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దర్శి నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సొసైటీ అధ్యక్షులను తన నివాసంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు , దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, పిడతల నేమిలయ్య, మరెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## హరిబాబుకు అభినందనలు

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండల సింగిల్ విండో చైర్మన్‌గా ఎన్నికైన టిడిపి నేత ఉప్పలపాటి హరిబాబు, డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన యలమందుల రెహముల్లాకు అభినందనలు వెల్లువెత్తాయి. బుధవారం వారిని పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించి గౌరవ వందనం తెలిపారు. ఈ సందర్భంగా ఆకుపాటి మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు. హరిబాబు నేతృత్వం లో వ్యవసాయ రంగం ప్రగతి బాట పట్టనుంది. రైతు సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తారని ఆకుపాటి వెంకటేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నీరుకట్టు రసూల్, ఆవుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు కమిటీకి నియామక పత్రాలు పంపిణీ








మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం కందుల నారాయణరెడ్డి మార్కాపురం మార్కెటింగ్ కమిటీకి నియామక పత్రాలు అందజేశారు. చైర్మన్‌గా మాలపాటి వెంకటరెడ్డి, వైస్ చైర్మన్‌గా దొండపాటి వెంకటే శ్వర్లుకి మిగతా కార్యవర్గానికి నియామక పత్రాలు శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చేతుల మీదగా అందుకున్నారు. మార్కెటింగ్ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేని సన్మానించారు. అనంతరం కమిటీ సభ్యులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచిం చారు. అనం తరం ఆర్టిసి బస్టాండ్ లో రెండు నూతన బస్సు లను ప్రారంభించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. అనంతరం నూత నంగా మార్కాపురం డిపోకు చెందినటువంటి రెండు ఆర్టీసీ బస్సులను ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని పలు ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాసరావు బుధవారం తనిఖీలు నిర్వహించారు. అనంతరం పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలను ఎరువులను రైతులకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి బుజ్జి భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రాప్ మిత్రలకు జాకెట్స్ పంపిణీ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట పంచాయతీ కార్యాలయంలో విధులు చేపడుతున్న క్రాప్ మిత్రలకు జాకెట్స్ పంపిణీ కార్యక్రమం డిప్యూటీ ఎంపీడీవో జీవీ కామేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ప్రతిరోజు ఉదయం పూట పంచాయతీ బండితో పాటు స్వీపర్లు యూనిఫామ్ తప్పని సరిగా ధరించాలని, క్రమశిక్షణకు యూనిఫామ్ తప్పనిసరి అని మరోసారి గుర్తు చేశారు. చెత్త బండి వస్తుంది అంటే ఆ వ్యక్తి యూనిఫారం చూడగానే చెత్త బండి వస్తుందని గ్రామాల్లో ప్రజలకు గుర్తొస్తుందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ షఫీ పాల్గొన్నారు.

## మిట్టపాలెంలో సైబర్ క్రైమ్‌పై అవగాహన



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మిట్టపాలెం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం మంగళవారం రాత్రి హనుమంతుని పాడు ఎస్సై కె.మాధవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ సైబర్ క్రైమ్ మోసాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తుంటే తగిన సమాచారం పోలీసు సిబ్బందికి తెలియజేయాలని సెల్ ఫోన్లు ద్వారా మోసాలు చేస్తున్నారని వారి పట్ల జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రహదారుల వెంబడి వెళుతున్న మహిళలపై దాడి చేయడం జరుగుతుందని గ్రామాల్లో కిరాణా షాపులు బంకుల్లో డ్రగ్స్ కొకెయిన్ లాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తుంటే తెలియజేయాలని అన్నారు. గ్రామాల్లో ఆస్తుల కోసం ఎక్కువ గొడవలు జరుగుతున్నాయని వాటిని అరికట్టవలసిన బాధ్యత మన అందరిపై ఉంటుందని అన్నారు. గ్రామ శివారులలో సిసి కెమెరాలు దాతల సహకారంతో బిగించుకోవడం వలన నేరస్తులను వెంటనే పట్టుకోవడానికి వీలుగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి జైలుశిక్ష



కొమరోలు, మేజర్‌న్యూస్: మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికీ గిద్దలూరు జడ్జి భరత్ చంద్ర జైలు శిక్ష విధించినట్లు స్థానిక ఎస్సై జె.నాగరాజు తెలియజేశారు. కొమరోలు మండలంలో మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికీ స్థానిక ఎస్ఐ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలలో మద్యం తాగినట్లు గుర్తించి వారిపై కేసు నమోదు చేసి గిద్దలూరు కోర్టులో ప్రవేశపెట్టగా మద్యం తాగిన ఇద్దరికీ ఒక్కొక్కరికి చొప్పున రూ.10వేలు చొప్పున జరిమానా విధించడంతోపాటు ఓ వ్యక్తి 50 రోజులు మరో వ్యక్తికి 30 రోజులు న్యాయమూర్తి భరత్ చంద్ర జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలియజేశారు. ఇప్పటికైనా వాహన చోదకులు గమనించి మద్యం సేవించి వాహనాలు నడపకుండా, బాధ్యులు కాకుండా చూసుకోవాలని సూచించారు.

## దోచిన డ్వాక్రా డబ్బు




పామూరు, మేజర్‌న్యూస్: వెలుగు కార్యాలయం అవినీతి కేంద్రంగా మారిందని, మహిళలు కష్టపడి పొదుపు చేసిన రూపాయిలకు భద్రత లేకుండా పోయిందని జిల్లా ఐద్వా అధ్యక్షురాలు సయ్యద్ షమ్మీ ఆవేదన వ్యక్తం చేశారు. గోపాలపురం గ్రామానికి చెందిన గ్రూపులో రెండుకోట్ల అవినీతి జరిగిందని, బాధితులు వెలుగు కార్యాలయం ఎదుట ధర్నా చేసినా అధికారులు చలించలేదని మండిపడ్డారు. వెలుగు సిబ్బంది, బ్యాంకు అధికారుల చుట్టూ ఈ స్కాండు తిరుగుతోందని స్పష్టం చేశారు. అవినీతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకుంటే డ్వాక్రా మహిళలతో ఐద్వా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జి.భానుమతి, మదారమ్మ, అంకమ్మ, ఖాదర్ నిషా, మస్తానమ్మ, రజియా, మైమూన్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల దుకాణాలపై విజిలెన్స్ దాడులు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకంలో విత్తనాలదుకాణాలపై విజిలెన్స్ అధికారులు స్థానిక అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో శ్రీలక్ష్మి బాలాజీ సీడ్స్ దుకాణంలో అధికారులు దాడి చేయగా ఎనిమిది లక్షల 67 ఎనిమిది వందల రూపాయల విలువచేసే విత్తనాలను ఎవరికి విక్రయించకుండా సీజ్ చేసినట్టు విజిలెన్స్ అధికారులు స్థానిక వ్యవసాయ శాఖఅధికారి సంగమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో పత్తి మొక్కజొన్న మిరప వరి విత్తనాల బిల్లులను తనిఖీ చేశారు. అందులో ఎనిమిది లక్షల 67 వేల ఎనిమిది వందలు రూపాయలు విలువ కలిగిన విత్తనాలను సీజ్ చేశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఏ.డి తోటకూర శ్రీనివాసరావు, విజిలెన్స్ ఇన్స్పెక్టర్ షేక్ సుభాని, టెక్నికల్ అసిస్టెంట్ వేణు, స్థానిక వ్యవసాయ శాఖ అధికారి సంగమేశ్వర్ రెడ్డిలు దాడులు నిర్వహించారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ హాస్పిటల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను వైద్యులు, వైద్య సిబ్బంది అందించాలని జిల్లా ఆరోగ్య శాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సంతనూతలపాడు మండలం వేములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును బుధవారం డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు సందర్శించి వైద్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. వైద్య సేవలు ద్వారా ప్రజలు మన్ననలు పొంది ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై డిఎంహెచ్వో సిబ్బందితో సమీక్షించారు. హాస్పిటల్ రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వేములపాడు మెడికల్ ఆఫీసర్ జి.కమల, సూపర్వైజర్లు అరుణ్ కుమారి, సురేఖ, శేషారావు, ఫార్మసీ ఆఫీసర్ కే.రత్నాకర్ బాబు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడులు

నిజాంపట్నం, మేజర్ న్యూస్: పేకాట శిబిరంలో కోతముక్క ఆడుతున్న వ్యక్తులపై దాడులు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్న సంఘటన బుధవారం అడవలదీవి స్టేషన్ పరిధిలో నక్షత్ర నగర్ లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అడవులదీవి ఎస్సై బత్తుల బాబురావు, మరియు నిజాంపట్నం ఎస్సై కందుల తిరుపతిరావు వారి సిబ్బందితో కలిసి వచ్చిన సమాచారం మేరకు అడవులదీవి స్టేషన్ పరిధిలో నక్షత్ర నగర్ బీచ్ దగ్గరలో మడఅడవులలో పేకాట కోతముక్క ఆడుతున్నారని వచ్చిన పక్కా సమాచారంతో శిబిరంపై దాడి నిర్వహించగా పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు మరియు వారి వద్దనున్న రూ 9,250 నగదును స్వాధీనపరచుకున్నట్లు వారు తెలిపారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికుల ర్యాలీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత నెల రోజులు పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ బుధవారం నుంచి పారిశుద్ధ కార్మికులు సమ్మెకు దిగడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల మొండిగా వ్యవహరిస్తూ కాలయాపనచేస్తున్నది గత్యంతరం లేక కార్మికులు సమ్మెబాట పట్టారు. గత సమ్మెకాలపు ఒప్పందాలకు జీవోలను వెంటనే విడుదల చేయాలని,పారిశుద్ధ్య పనులను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని, జీవో 36 ప్రకారము ఇంజనీరింగ్, కోవిడ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని, సంక్షేమ పథకాలన్నీ కార్మికులందరికీ అమలు చేయాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్,గ్రాట్యూటీ,ఇవ్వాలని, దహన సంస్కా రాలకు రూ.20000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాలేటి ఏడుకొండలు, పాడిబండ్ల పద్మ, టీ.నరసయ్య, పి.కోటేశ్వరరావు ఇ.నాగయ్య, బి.ఏడుకొండలు, జె పిచ్చయ్య, గోవిందు, ఏ కోటేశ్వరరావు, చెన్నమ్మ,విజయ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పునాటికి ఘన సత్కారం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి విశాల సహకార సొసైటీ చైర్మన్గా నూతనంగా నియమితులైన సీనియర్ టీడీపీ నాయకులు పునాటి వెంకట్రావుని శాలువా, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు, ముస్లిం డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాదర భాష,బీసీ రాష్ట్ర నాయకులు బత్తుల మల్లికార్జున,జాతుల కవి పిన్నిక శ్రీనివాసరావు,ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగస్తులు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## నల్లగుంట్ల, కొర్రపోలు గ్రామాల్లో ‘పొలం పిలుస్తుంది’

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల, కొర్రపోలు గ్రామాలలో వ్యవసాయశాఖ వారు పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ గ్రామంలో సాగుచేసిన మొక్కజొన్న, ఆముదం పంటలను క్షేత్ర పర్యటన చేసి రైతులకు సస్య రక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్యం గురుంచి రైతులకు అవగాహనా కల్పించారు. ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం కింద కంది, మినుము, ఎండుమిరప, సజ్జ, నువ్వులు, వరి పంటలను భీమా రైతులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ఓఎఫ్ఆర్ కో ఆర్డినేటర్ మంథయ్య, వీఆర్వో జయప్రకాశ్, గ్రామ పెద్దలు శేఖర్, రైతులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని బుర్లవారిపాలెం, పిట్టువారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల వ్యవసాయ సహాయ సంచాలకులు టి.రత్నకుమారి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం అధికారి మాట్లాడుతూ రైతులందరూ జీలుగా, ఇతర పచ్చిరొట్ట పేర్లు వేసుకొని భూమిలో సేంద్రీయ ఎరువును పెంపొందించుకొని నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని తెలిపారు. రసాయన ఎరువుల ఉపయోగాన్ని తగ్గించుకోవడం వలన ఖర్చు తగ్గడమే కాకుండా భూమిలోని ఉపయోగకరమైన జీవజాతులను పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.నిర్మలాదేవి, వీఏఏలు శ్రావ్య, పావని పాల్గొన్నారు.

## చెన్నయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని దిరిశ వంచ గ్రామానికి చెందిన చెన్నయ్య (45) పేద రజక కుటుంబం 9 నెలల కాలం నుంచి రెండు కాళ్లు, రెండు చేతులు చచ్చుపోడిపోయి మంచానికి పరిమితం అయ్యాడు. చెన్నయ్యకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తెకి వివాహం చేశారు. రెండవ కుమార్తె స్రవంతి పదవ తరగతి చదువుకొని తండ్రి సహాయకంగా ఉండి కాలేజీ మానుకున్నది. కుమారుడు చరణ్ 9వ తరగతి అదే గ్రామంలోని జడ్పీహైస్కూల్‌లో చదువుతున్నారు. ప్రస్తుతం చెన్నయ్యకు పింఛన్ కూడా మంజూరు కాలేదు. సెంటు పొలం కూడా లేదు. తల్లి రమణమ్మ ఫిట్స్‌తో అనారోగ్యంతో ఉంది. చెన్నయ్య ఆరోగ్యం బాగుపడాలంటే అన్ని విధాలుగా ఆదుకోవటానికి ప్రభుత్వపరంగా, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ నాయకులు, అధికారులు స్పందించి వారి కుటుంబానికి ఆర్థిక సహకారం అందించి, వారి పిల్లల చదువుల కొరకు సహకరిస్తారని రజక సంఘం జిల్లా కార్యదర్శి రాయల మాలకొండయ్య, జిల్లా సంఘం నాయకులు బాల చెన్నయ్య విజ్ఞప్తి చేశారు. వారి కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ 9603212279, ది ప్రకాశం డిస్ట్రిక్ట్ కో–ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ అకౌంట్ నెంబర్ 706003 761159, ఐఎఫ్ఎస్ఈ కోడ్, ఏపిబిఎల్ 0008011లకు పంపాలన్నారు.

## యథార్థవంతునిగా జీవిస్తే దేవుడు దీవిస్తాడు

### పాస్టర్ల సమావేశంలో దైవ సేవకులు డి.యోహాన్



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: లోకంలో ప్రతి వ్యక్తి యదార్థవంతునిగా జీవిస్తే దేవుడు వారి కుటుంబాలను భూమి మీద ఉన్న సమస్త జనుల కంటే ఎక్కువగా దీవిస్తాడని అదే క్రమంలో విశ్వాసికి నటన జీవితం ఉండకూడదని పెద్ద దోర్నాల మండల పాస్టర్ల సంఘం నాయకుడు దైవసేవకుడు డి.యోహాను ఉద్బోదించారు. పెద్ద దోర్నాల మండల క్రిస్టియన్స్ పాస్టర్స్, ఇవాంజెలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు పాస్టర్ బొప్పూరి ప్రభుదాస్ అధ్యక్షతన బుధవారం హల్లెలూయ ప్రార్ధన మందిరములో పాస్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాస్టర్లు జి.బాబురావు, శాంతి వర్ధన్, డి.యోబు, గౌతమ్, ఎల్లయ్య, సింగా ఏసులు, సింగా వెంకటేశ్వర్లు, తంగిరాల సురేష్, పి.జాషువా, వై.ఆశీర్వాదం, ఎం.ఆనంద్, కే.మోజస్, చాట్ల విజయ్, పూర్ణకంటి ప్రభుదాస్, పలువురు దైవ సేవకులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం సోషల్ మీడియా సెల్ జిల్లా కోకన్వీనర్‌గా శ్రీనివాసచారి

పొదిలి, మేజర్‌న్యూస్: విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీని జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి నియమించారు. జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం లకు అనుబంధ సంఘమైన సోషల్ మీడియా సెల్ జిల్లా ఓ కన్వీనర్‌గా కొనకనమిట్ల మండలం సిద్దవరం గ్రామానికి చెందిన పునుగోటి శ్రీనివాసచారి నియమితులయ్యారు. ఆ మేరకు జిల్లాసోషల్ మీడియా కన్వీనర్ సుతారం కోటి పునుగోటి శ్రీనివాసచారికి నియామక పత్రం అందించి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘం సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కుందుర్తి సీతారామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదుముడి రవి ప్రసాద్, విశ్వనాథ చారి, కోశాధికారి రాచర్ల రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫణిదపు సుధాకర్, గౌరవ అధ్యక్షులు నిమ్మల సూర్యం, జిల్లా కార్యదర్శి రాచర్ల బాల బ్రహ్మచారి, ఉపాధ్యక్షులు గుత్తికొండ కళ్యాణం, సహాయ కార్యదర్శులు ఉప్పులూరి రంగస్వామి, గుత్తికొండ రాంబ్రహ్మం ,నిమ్మల లక్ష్మీనారాయణ, గుంటూరు వసంతం, గుంటూరు చంద్ర, మాలపాటి జ్ఞాన బ్రహ్మం, పూసపాటి బ్రహ్మం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పంటల సాగుపై అవగాహన



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం రైతు సేవా కేంద్రం పరిధిలోని కిష్టంపల్లి గ్రామంలో బుధవారం జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారు ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 క్రింద ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసే పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాదికారి వి.రవి కుమార్ వ్యవసాయ శాఖ నందు అమలులో ఉన్న పథకాలు, విత్తన సరఫరా మొదలైన అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయధికారి వి.వి.శేషమ్మ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి, కంది, మినుము, అలసంద పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కొత్త వరకు చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఉద్యానాధికారి విష్ణుప్రియ ఉద్యాన శాఖలోని పథకాలు, నిమ్మ, కూరగాయ పంటలలో చీడ పీడల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులకు వరి, కంది, మినుము, సజ్జ పంటలలో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల కరపత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ.ఓ గోపిక్రిష్ణ, వి.ఎ.ఎ భరత్, రైతులు పాల్గొన్నారు.

## ‘ఓటు కోసం కాదు... పాలనను గుర్తు చేయడానికే’



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల గుండెల్లో నిలిపే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని మేము ఇంటింటికి తిరుగుతున్నది ఓట్లు అడగడానికోసం కాదు... ఒకే ఏడాదిలో జరిగిన మార్పును, సంక్షేమ పథకాలను గుర్తు చేయడానికే అని కంబాలదిన్నె గ్రామ టిడిపి అధ్యక్షుడు మన్నం రమణయ్య స్పష్టంగా చెప్పారు. సూపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుదవారం కంబాలదిన్నె గ్రామంలో బూత్ నెం.288 పరిధిలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మాటల ప్రభుత్వమైతే కాదు మార్పు తీసుకువచ్చిన ప్రభుత్వమని ప్రజలే సాక్ష్యంగా చెబుతున్నారు అని మన్నం రమణయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోళ్ళ కొండయ్య, యూనిట్ ఇన్చార్జి గోళ్ళ వీరబాబు, ఏలూరి నరసింహారావు, మల్లెల శ్రీనివాసులు, చింతగుంట దశరథ, చింతకుంట చిన్నమాల కొండయ్య, చింతగుంట జ్యోతి, కోలా కృష్ణమూర్తి, కోలా కొండమ్మ, చింతకుంట వరమ్మలు పాల్గొన్నారు.

## పంటల బీమా సద్వినియోగం చేసుకోవాలి



పంగులూరు, మేజర్ న్యూస్: ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొండమూరు, జనకవరం గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి కౌలు రైతు తప్పనిసరిగా కౌలు కార్డు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు కలిసి తీసుకోవాలని, దీనివలన పంట కౌలు రైతు పేరు మీద నమోదు చేయించుకోవచ్చని, రాయితీపై విత్తనాలు పొందవచ్చనని, పంట నష్టం జరిగితే పరిహారం పొందవచ్చునన్నారు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద మినుము, పెసర, కంది పంటలకు జులై 30 వ తారీకు లోపు వరి పంటకు ఆగస్టు 15 తారీకు లోపు లోన్ తీసుకునేవారు బ్యాంకు లోను తీసుకోకుండేవారు మీ సేవ కేంద్రాల్లో ప్రీమియం చెల్లించవలసిందిగా వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి తేలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్ జె. దినేష్,నవనీత రైతులు తదితరులు పాల్గొన్నారు.